ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౧.	ఆంగీరసనామసంవత్సరము. మాఘఫాల్గునమాసములు.	సంచిక ౬.

ఎదురుకోలు.

శ్రీ. తి. వ. నారాయణస్వామిగారు, రుసింగిఅగ్రహారము.

శా. పంప న్వ్యాసి తలఁపువిప్రవతన పున్న్యావసన్న న్నైళ్లుదాఁ
టింపం జాలుపు తేర్ల మన్నియని బొట్టె ల్వచ్చుట ల్గాంచి యా
సొంపుగ్గుత్తుక కొమ్మలెంకిమగఁ డచ్చో వచ్చునవ్వారి గు
ర్తింప న్నైమ్మెరకూన మేటియని యర్తిం బిల్చి తానిట్లనున్. ౧

క. అనుమఁడ వినుమనుమఁడ ని, న్నెనయఁగలదంట పుడమి నెనఁగునె కడిమిన్
గొనముసఁ దెలివిడిచే వి, న్ననువున నెనరునను వెలపునను మాలిమిచేన్. ౨

చ. మనమలపొంతల న్దిరుగు మానిసుల న్గనుఁ గొంటి వారలే
ఖనిఁగొని వాత్మెకంబులకుఁ బట్టగుకానకు రాఁగతెంబొ మా
యునికి రొటింగి వేగనులయుక్కరిబొట్టియుఁ డంపఁ దెంపునన్
మనలను ప్రేల్మిడిం గలన మార్కొనరారుగదా తలంపుమా. ౩

ఉ. నిక్కపు జోగు లన్నకరణి న్గలపోయుడ కన్నఁ దూపులు
జక్కనిసింగిణు ల్దరకనంబులు నూనఁగ నేల నేలతేం
డ్లక్కట వీరలంచనఁ గటా వలిపమ్ముల నేది రొండకుం
డక్కుచు నేల నారలు జడ ల్లడుదాల్చుచుఁ గాననుండఁగన్. ౪

క. ఏకతమున నేకతమున, నీకావకు రాఁగతంబొ ? యేడ్తెఱ నెవనిం
జీకాకునొందఁజేయుదు, రో కాకెవ్వానిమనుతురో కనుఁగొనదే ? ౫

ఉ. మారుతురైనచోఁ బిలుకుమార్పును నెయ్యురకాఁ దలంచుచోఁ
గూరిమిమీఱ మన్ననలకు స్తుతిగా నొనరించి వారలన్
గారవమొప్ప బందుగులుగా మనసీమును జేర్పు దాయమం
దారపుగాడ్పవౌదువు కదా ! యనదా నిను గెల్వ నేరికిన్. ౬

క. వారలపూన్కియుఁ గర్జము, నేరుపును న్లావునెఱిఁగి నేటుగ మమ్మున్
జేరుదురో సూడుగమిం, జేరుదురో తెలియ నుపమచేయుదె? యనఁగన్. ౭

సీ. మంటకంటనెనంగు దంటకన్నేరింటి సరు లెదఁ దఱచుగా నిరవుకొల్పి
నలువబాబాలవెన్నెలనెన్నఁదగు వన్నెనలరుమేనను బూది కలపములఁది
కెంపువన్నియ నింపు నింపుపెన్నెరుల నొజడఁజొక్కెముగ నెత్తినడుమఁ జుట్టి
బలుకాన నలరు జోగులబాగు గనుపట్ట మొలనిండ కేగురు వలువఁ జుట్టి

గీ. వలుదసారబుఱ్ఱ నొకకేల నలువుమెఱయ
లాఁతమొకకేలఁ జేకొని లాఁతినెఱుఁగ
నట్టి నిక్కపుబాసవాల్టిట్ట యనఁగ
దనరు వేసమ్ముఁగొనె సీటితాతకూన. ౮

మ. తనదా వాలక మిట్టులేర్పఱిచి వాఁతన్నాఁతపల్కు ల్వెరల్
వినఁగాఁ బల్కుచు గట్టుడిగ్గి యఱవన్ వేవచ్చి చెంగల్వరా
యనిసంగాతికొలంపుదివ్వియలచాయన్జేరి కేల్మోడ్చి వి
న్ననువుస్సిమగు నీదచూలి కడునెయ్యంబొప్పఁ దా నిట్లనున్. ౯

శా. సామీ ! మూఁడుజగమ్ము లేత్తెఱ గడించంజాలి యేపారు మీ
రేమన్నీనికడిందిపున్నెముల నెంతేవేడ్కఁ బండింపఁగా
సీమాడ్కి న్నిడిమాసులై పుడమిపై నింపొందుచున్నారొకో ?
మీమీతల్లియుఁ దండ్రి యెవ్వరకొ ? నెమ్మిన్నాకు విన్పింతురే ? ౧౦

ఉ. చెందొవసూడుజేదొలర చెల్వన నల్వన మీఱు మీరలే
కందువనుండు రేదొసఁగు గల్గుటనో వినుకెంకిఁబాసి యీ
చందపుబొందుల న్మలచక్కి మెలంగెడు వేల్పులొక్కొ ? మీ
చందము ఏసదోయి కరుసంబుగ నింబుగ నానతిత్తురే. ౧౧

ఉ. ఆగడ మెద్దియేని గని యాఅనియారస మొప్ప సిగ్గులన్
డోఁగఁగ నిట్లు కానలకుఁ ద్రోచెనొ మీ మొకిమీఁడు; లేక నే
యీగడపైకె మెకంబులకు నిల్లయి పెల్లుగ బీతుగొల్పుచున్
జేగయుడంచు కానలకుఁ జేరఁగఁ రాఁ గతమ మ్యెఁ దెల్పుఁడా. ౧౨

క. ఒడిమెలకునొడిమెలగుమీ, మొడళులురవణములఁ బాసి యుండియుఁ దేజున్
విడువ వదేకతమున మీ, మొడళులఁ గైసేయఁ దలఁపరో దొరలారా. ౧౩

క. వినువెజ్జు లనఁగఁ దగు మీ, మ్మనవచ్చునె యున్నడమ్ము లని; మీమొడలం
గనవచ్చు పోఁడుముల తేం, డ్లనవచ్చునొ బానవాలు లని యనఁ దగునో.

క. నడబెడఁగు నొడలిమొకుపును, నుడికారపుసొరు తొడల నూల్కొనుతీరున్
వడిఁ దోఁపఁజేయు మీరీ, పుడమి మనుకఁగల్గు రాచప్రోడ లనంగన్. ౧౫

ఉ. ముత్తిగతానెరావనుల మోసలల న్పలితంపుఁ దమ్మితా
మొత్తపుఁ గూర్పు మాడువుల ముద్దగు నిద్దపు మూలతాలచే
నెత్తగు మేడల న్దిరుగ నిమ్మగు మీనును మెట్టుఁ దమ్ములీ
కత్తులవంటి తాలు కడుఁ గాఁడఁగ వాడఁగఁ జేయఁ బాడియే. ౧౬

మ. జడలు న్నారలుఁ దాల్చికానలనె నిచ్చల్ గ్రుమ్మరంగోరు మీ
రొడల న్జానగువింట్లుఁ బత్తలిక లెన్నో తూపులు న్గాంచి నా
మొడఁద న్నందియమాట మీకత లోకింతే సుబ్బుదాఁక న్నిమున్
నుడివాలుంబడవాలు లంచనెద నన్నుం గూర్మిచున్నింపకే. ౧౭

ఉ. దాయలలోనఁ జేరఁడు గదా తొవదాయయనుంగుపట్టి యీ
చాయల రక్కసుల్దిరుగు జాడలఁ గన్గొని వారినొంప నీ
తోయమున న్దొన లల్లుకుఁ దూపులు సింగిణు లొప్పఁగానలన్
డాయఁ దలంచి రొక్కొ చెపుడా కలరూపున నున్నమీకతల్. ౧౮

క. ఈనెలవున మీబందుగు, లేని కడుంగూర్పువార లేని యుఁ గలరే
పూనినకర్జమునకునై, జానగు బానటను వెకుకఁ జదువారలొకో. ౧౯

క. నిక్కమిది యేని మీకుం, జక్కనినంగాతినిందె నమకూర్చెద మా
చక్కికి విచ్చేయుదురే, జక్కులకవఁ దెగడు జోగిచందురులారా. ౨౦

మ. కలఁడీగట్టునఁ జెట్టునట్టుగమి లెంకల్గాఁ జోకా యర్తిచే
నలువొ వాఁడను కోతిరాయఁడు దురానన్మబ్బు రాకూన యిల్
వెలలింప న్నెల విందుఁ జేసికొని మోలివ్రాలిపై రొంటమిం
దొలఁగ న్దోవియఁగ బానసై నిలుచుజోదున్గొరి యేకారుచున్. ౨౧

చ. గోనములతావు కయ్యముల కున్దగులావరి తాల్మియిక్క నే
టునకుఁ గలంకు దాయలకు డాంకెన నెయ్యురపాలివేల్పుప్రమా
నన నలరారు జక్కవలయంటుకొమారునితోడిచెల్మి మీ
కెనసిన మేల్మిబంగరున కింపగుతావి యొసంగినట్లగుణ్. ౧౨

మ. జగముంగంటినిసుంగుతోఁ జెలిమి కిచ్చంజేయువారేని యు
జ్జగజెట్టీఁ డొకలెంకయై తనరి నిచ్చల్దోడునీడౌచు మీ
వగలన్దీర్పఁగలాఁడు నిక్కమని తేల్పంబూన నేలన్నఁ గ్రో
లగనౌ పానకమెట్టిదంచు ననునేలా? యారగింపౌ నెడన్. ౧౩

క. తెమ్మెరకం దీవకువ్వున, నమ్మికతోఁ బట్టి నెనరు నను నిల్చిన డెం
దమ్ముల నలరారిరి చెం,దమ్ములరాకొలపుజింకతాల్పులుమిగులన్. ౧౪

మ. అనుచుం బయ్యెరబొట్టెఁ డాడఁగ జెడంగైనట్టి యామాటలన్
వినుచుం దమ్మిబొజంగువంగనపురేవెల్లైన యాలక్ష్మణుం
డనెఁ దానిట్లని జోగివెన్నెలలరాయా! నీదువల్లొల్లడు
న్వినవింద్రై మదికించె జక్కవలకున్వెల్గురాకన్బలెన్. ౧౫

అభిజ్ఞానశాకుంతలము.

సాహిత్యవిద్యాప్రవీణ, బులుసు వేంకటరమణయ్యగారు-రామతీర్థము.

క్రిందటిపరిషత్సంచికలో బ్ర. శ్రీ. అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రులుగారు కాళిదాసుశాకుంతలమునందలి దుర్వాసశ్శాపవృత్తాంతము తక్కినయంకముల స్థితికొఱకును, నిర్వహణమునందు నిరూపింపవలసిన యద్భుతప్రతిపాదనము కొఱకును, షష్ఠాంకమునందలి ప్రవాసవిప్రలంభవర్ణనము కొఱకును మాత్రమగుచున్నదనియు, స్వభావవిషయమున భారతమునందలి శకుంతలాదుష్యంతులే బాగుగఁ జిత్రింపఁబడిరనియు నొకవిషయమును బ్రతిపాదించియున్నారు. దుర్వాసశ్శాపవృత్తాంతాదికము తక్కినయంకములస్థితికి, నద్భుతమునకు, విప్రలంభవర్ణనమునకు నుపకరించుటలో సందేహము లేదు; కాని దానికి ముఖ్యములగు ప్రయోజనము లయ్యవియే కావనియు రసమును నాయకస్వభావమును బరిపోషించుటయే కవ్యుద్దిష్టము లై యుండవచ్చునేమో యనియు నాయాశయము.

మహాభారతమునందలి శకుంతల కొడుకుం గొని పతికడ కేగి తొల్లింటివృత్తాంతము నెఱుకపఱిచినను దుష్యంతుఁ డది యెఱిఁగియు నెఱుఁగనివాఁడు పోలె "ఏ నెఱుఁగ నిన్ను నెక్కడిదానవు? మిన్నక యనుచితంబులు పలుకంగా నేల? యరుగు మంబురుహానన యెందుండి వచ్చి తందులకు వడిన్" అని యనుట యుచితము కాఁగలదా? "అన్యు లెఱుఁగమిఁ జేసి లోకాపవాదభీతి నెఱిఁగియు నిత్తన్విఁ బ్రీతి దప్పి యెఱుఁగనంటిని" అనువచనమును బట్టి రాజు కోరియే యసత్యమాడినట్లు వ్యక్తము కాకుండునా? దృశ్యకావ్యమున నట్లు నిబంధించినచో సహృదయు లగుసామాజికులకు రసాస్వాద మేరీతిని గలుగఁ గలదో చదువరు లూహింపకపోరు. శ్రవ్యవిషయమునఁ గూడ నిట్టియెడ రాజు సభ్యులకెల్లఁ గలతెఱం గెఱింగించి వారు చెప్పినట్లు నడుచుటను వివరింపవలసి యున్నది. రాజు స్వభావము నెఱింగిన సభ్యులు తద్వాక్యములను విశ్వసింపకుందురా? సులభము లగుమార్గాంతరము లుండఁగా వానిని విడిచి లోకమున నపవాదము కలుగునేమో యని యనుమానించి దానిని సిద్ధాంతీకరించి తన్మూలముగ ననృతము లాడి (సిదప) మఱలఁ దనదే తప్పని యొప్పుకొనుట కూడ రాజుస్వభావమును బరిపోషింపఁజాలదేమో! అప్పటికి గౌరవించినను, సత్య

దూరుఁడును, ధీరుఁ డగురాజు తనయెడఁ బరిపూర్ణ మగునను రాగము చూపు నని శకుంతలమాత్రము నమ్ముటెట్లు?

తపోవనమున వైఖానసవ్రతమున నున్న మునికన్యకలు తక్కినప్రసంగములను మాని శృంగారప్రసంగములనే దొరకొనుట యనుచిత మని శ్రీశాస్త్రులు గారి యభిప్రాయమైనట్లు తెలుచున్నది. కాని శాకుంతలమును శృంగారరస ప్రధాననాట్యముగఁ జేయఁదలఁచిన కవి శృంగారమును వర్ణింపక తక్కినవాసిని వర్ణించి యంతటితో నంకమును తేవనెత్తినచో రసాస్వాదము కాని ప్రథమాంక ప్రయోజనము గాని, బీజముగాని వ్యంగ్యములగునేమో యని నాసందేహము. వనితలకు శృంగారచేష్ట లొకరు మప్పనక్కఱలేదు. యౌవనమే యౌవనిని జేయఁగలదు. మఱియు నుచితజ్ఞుఁ డగుకవి యౌవనమదోద్రిక్తములగు భావములను జాలవఱకును గప్పిపుచ్చి యెంతటికిని సాధ్యముకాకుండునపుడు "కింపున రిమం ప్రేక్ష్య తపోవన విరోధినో వికారస్యగమనీయాఽస్మిసంవృత్తా" అని శకుంతలచేఁ బల్కించియున్నాఁడు. అదియు స్వగతముగనే, కావుననే యచట భావము లేమియు నుద్రిక్తములు కాలేదు.

మహాభారతమునందలి శకుంతలను గనుఁడు. ఆమె దుష్యంతుఁడు చక్రవర్తి యని యెఱింగియు, నించుకంతయు లజ్జను గాని సంకోచము గాని ప్రకటింపక దుష్యంత! అని సంబోధించి యడిగినదే తడవుగఁ దనజన్మవృత్తాంతమును తూ, చా, లు తప్పకుండ నేకరువుపెట్టినది. తొలుత రాజు "కణ్వదర్శనార్థినై వచ్చితి; నాతఁ డెక్కడ?" అని యడుగ నామె "ఫలములఁ దేఁబోయె, నొకింతతాళుఁ" డని నిల్పి యకారణముగనే మందహాసము సేసెను.౧. అయ్యది మునికన్యకకే కాదు; సామాన్యముగఁ గన్యకకుఁగాని సతియగునామెకుఁ గాని యుచితమై యున్నదేమో కనుఁడు. మఱియొక సంగతి. శకుంతల తన జన్మవృత్తాంతమును రాజున కెఱింగించుచుఁ దండ్రియగు విశ్వామిత్రుని తపస్సు చెఱచుటకుఁ దనతల్లి యగుమేనక యింద్రలోకమునుండి వెడలునపుడు దేవేం

౧ అపశ్యమాన స్తమృషిం తథాచోక్త స్తయా చ సః।
తాం దృష్ట్వాచ వరారోహాం శ్రీమతీం చారుహాసినీమ్॥ ౧౦
దర్శనాదేవహి శుభే త్వయా మేఽపహృతం మనః॥ ౧౩
ఏవ ముక్తాతుసా కన్యా తేన రాజ్ఞా తదాశ్రమే।
ఉవాచ హసతీ వాక్య మిదం సుమధురాక్షరమ్॥ ౧౪
[మహాభారతే ఏకసప్తతితమోఽధ్యాయః॥]

త్రుని గోరినకోరికలను సిగ్గుమాలి వివరించినది. [మేనక విశ్వామిత్రుని జేరనరుగునపుడు వాయుదేవుఁడు వస్త్రము నెగురఁగొట్టవలె ననియు, మన్మథుఁ డానమయమున సాయపడవలె ననియు మేనక కోరినకోరికలు] ౨. అట్లు వివరించుట వనితాలోకమున కెంతటిలజ్జాకరమో పాఠకు లూహింపకపోరు.

శకుంతల యంతటితో విరమించెనా ? లేదు. తనజనయిత్రి యగు మేనక తపోవనమును జేరి విశ్వామిత్రునికిఁ బ్రణమిల్లి యెట్లు నాట్యము నొనర్చిన గాలిచేఁ దనకట్టు వలువ యెగిరిపోవునో యారీతిని నృత్య మొనర్చె ననియు, నంత నావస్త్ర మెగిరిపోయిన దనియు నెగిరినదానిని నెమకు నెపమున వివస్త్రయై మునిసమీపస్థానమున కరుదెంచె ననియు, నపుడు ముని యామె రూపసౌందర్యసంపదకు ముగ్ధుఁడై మోహించి యామెం గూడెననియు, నంతట వారికిఁ దాఁబుట్టితి ననియుఁ జెప్పెను. 3. ఇట్లు నిర్లజ్జయగు మహాభారతశకుంతలకంటె, కాళిదాసుని శకుంతలయే యుచితరీతిని జిత్రింపఁబడిన దని తేలకమానదు. ఇట్టియెడ మహాభారతభక్తికంటె నాటకభక్తియే స్వభావపరిపోషకముగను సహృదయావర్జకముగను గలదేమో యని నాసందేహము.

---

౨ కామంతు మే మారుత స్తత్రవాసః । ప్రక్రీడితాయా వివృణోతు దేవః॥
భవేచ్చ మే మన్మథ స్తత్ర కార్యే । సహాయభూతస్తు తవప్రసాదాత్॥ ౪
[మహాభారతే వనపర్వణి ఏకసప్తతి తమోఽధ్యాయః.]

3 అభివాద్య తతస్సాతం ప్రాక్రీడదృషిసన్నిధౌ ।
అథోవాహచ వాసోఽస్యా మారుతశ్శశిసన్నిభమ్॥
సాఽగచ్ఛత్ త్వరితాభూమిం వాసస్తదభిలిప్సతీ ।
స్మయమానేవ సవ్రీడం మారుతం వరవర్ణినీ॥
పశ్యతస్తత్ర తస్యర్షే రప్యగ్నిసమచేతసః ।
విశ్వామిత్రస్తత స్తాంతు విషమస్థా మనిందితామ్॥
...వాససిసంభ్రాన్తాం మేనకాం మునిసత్తమః ।
అనిర్దేశ్యవయోరూపా మపశ్యత్ వివృతాంతదా ।
తస్యారూపగుణాన్ దృష్ట్వా సతువిప్రర్షభ స్తదా ।
చకారభావం సంసర్గే తయా కామవశం గతః ।
న్యమంత్రయత చాప్యేనాం సాచాప్యైచ్ఛ దనిందితా ।
తౌ తత్ర సుచిరం కాలం వనే వ్యహరతా ముభౌ ।
రమమాణౌ యథాకామం యథైకదివసం తథా॥
జనయామాస సముని ర్మేనకాయాం శకుంతలామ్॥
[మహాభారతే వనపర్వణి ద్విసప్తతితమోఽధ్యాయః॥]

కొన్ని గ్రంథాంతపద్యములు.

క. గుడికొమ్ము ఏత్వ మైత్వము, వడి నొత్వౌత్వములు సున్న లొనరఁగ రేఫల్
దిడిదప్పి వ్రాయకున్నను, గడుసరులవి యెఱిఁగి వ్రాసి కరుణింపవలెన్.

క. వ్రాలాశ్వభ్రలు తప్పులు, చాలంగల వేను శబ్దసంగతు లెఱుఁగన్
గేలింబెట్టక నవ్వక, పోలంగా దిద్దరయ్య బుధజనులారా.

ఉ. తప్పని చోటఁ దప్పనుచుఁ దప్పని యీరస మూనఁ బోకుఁడీ
తప్పినఁ దప్పు గల్గెనని తప్పని స్రుక్కుప మీరు దిద్దుఁడీ
యొప్పు టొకింత గల్గ మది నుబ్బుఁడు పండితులార మీకు నేఁ
దప్పని శిష్యుఁడన్ గురులఁ దప్పనె శిష్యునికీర్త్యకీర్తియున్.

గీ. వ్రాఁతతప్పువలన వాచకులగువారు, తప్పుగలిగనేని తగినయెడల
వలయునక్షరములు వెలయుఁగ దిద్దుఁడీ, సుకవులైనవారు సుస్థిరముగ.

క. లక్షణమెఱుఁగను బ్రతిఁదగ, వీక్షించి లిఖించినాఁడ నిందులతప్పుల్
అక్షరలోపము లొదవిన, లక్షణవిదులార సైచి లలి దిద్దుఁ డొగిన్.

క. ప్రతిఁ జూచి వ్రాసినాఁడను, అతిశ్వభ్రలువ్రాలుఁ జూడ నన్నియుఁ దప్పుల్
యతిగణప్రాసము లెఱుఁగను, మతిమంతులు తప్పుదిద్ది మన్నింపరయా.

క. సందియమువలదు నిదె మీ, కందఱకును వేడ్కతోడ నంజలిచేతున్
అందునఁ దప్పులు గలిగినఁ, బొందుగ దిద్దుటకు నేను భూసురులారా.

క, ప్రతినున్నరీతివ్రాసితి, నతిశయకవితాప్రచార మది యెఱుఁగను శ్రీ
సతిపతికరుణను దప్పులు, మతిమంతులు చూచి దిద్ది మన్నింపవలెన్.

శ్లో. సరభసకరవేగా ద్భ్రష్టవరాదిదోషో
యదిహాభవతువాచాపుస్తకే వాస్తదోషః
అవిదితపరదోషజ్ఞాః పీయూషపూర్ణాః
కరకృతమపరాధం క్షన్తుమర్హన్తిసన్తః.

శ్లో. తైలాద్రక్షే జ్జలాద్రక్షే చ్చోరా దగ్నిభయా త్తథా
మూర్ఖహస్తేననోపేయా దేవం వదతి పుస్తకమ్.

శ్లో. బద్ధహా స్తకటిగ్రీవ స్తబ్ధచక్షు రథోముఖమ్
కష్టేనలిఖితం గ్రంథం పుత్రవత్పరిపాలయేత్.

శ్లో. భీమస్యాపి రణేభంగో మునేరపి మతిభ్రమః
యదిశుద్ధం తదన్యత్ స్యాత్ మమదోషో నవిద్యతే.

శ్లో. యాదృశం పుస్తకందృష్టం తాదృశం లిఖితంమయా
అబద్ధోవా సుబద్ధోవా మమదోషో నవిద్యతే.

శాంత యెవరికూఁతురు ?

—। తులసి లక్ష్మీనారాయణమూర్తిగారు-ఇంజరం. ।—

జగన్నాటకసూత్రధారుఁడు ను శేషశాయి యు శ్రీవల్లభుఁడు నైన శ్రీమన్నారాయణుఁడు మునులచేతను, నింద్రాది బృందారకులచేతను బ్రార్థితుఁడై రాక్షసనాశము చేయుటకొఱకు భువిని రామావతారము నెత్తెను. చాలకాలమునుండి సంతానశూన్యుఁడై పరితపించుచున్న దశరథున కీతఁడు పుత్రుఁడై జన్మించెను. రాముఁడు పుట్టుటకుముందు దశరథుఁడు మునుల యాజ్ఞ నశ్వమేధయాగముఁ జేసెను. అయ్యశ్వమేధయాగమునకు శాంత భర్త యైనఋష్యశృంగుని రావించినఁ గాని యాగఫలము సంప్రాప్తము కా దని తెలిసి యాతని రావించి సఫలమనోరథుఁ డై దశరథుఁడు సుఖముండె నని పురాణములు చెప్పుచున్నవి. అట్టి దశరథుని మనోరథప్రాప్తికి హేతు వైన ఋష్యశృంగునిజాయ యగుశాంతవృత్తాంతమును దెలిసికొనుట యావశ్యక మై యున్నది. ఈమె యెవరికొమారితయో విచారించుట యే యీవ్యాసముయొక్క ముఖోద్దేశ్యము.

చాలమంది యభిప్రాయము శాంత దశరథునికొమార్త యనియే; ఆమె నాతఁడు రోమపాదుఁ డనురాజునకు దత్తతగా నిచ్చెననియు రోమపాదుఁ డీమెను స్వీకరించి కన్నపుత్రికకంటె నెక్కువ మక్కువతోఁ బెంచె ననియు లోకమున నొక ప్రతీతి కలదు. అవిషయమునే భవభూతికూడఁ దనయుత్తరరామచరితనాటకములో నిట్లు చెప్పియున్నాఁడు.

> శ్లో. కన్యాం దశరథో రాజా శాన్తాం నామ వ్యజీజనత్
> అపత్యకృతికాం రాజ్ఞే రోమపాదాయ తాం దదౌ.

దేని నాధారముగఁ జేసికొని యిట్లు చెప్పెనో తెలియదు. వాల్మీకిరామాయణమునం దెక్కడను గూడ నీవిషయమై యిట్లు వ్రాసియుండలేదు.

ఈమె దశరథునికొమార్తయే యైనపక్షమున రామాదుల జననమువలెనే యీమెజననప్రకారముకూడ రామాయణమునఁ జెప్పఁబడియుండును. రామాయణమున నెచ్చటను శాన్తాజననక్రమము చెప్పఁబడియుండలేదు.

మఱియు దశరథునకుఁ గౌసల్యాదులు ముప్పదురుమాత్రమే భార్యలున్నట్లు రామాయణమునఁ బ్రసిద్ధముగ నున్నది. ఈముగ్గురికంటె నితరభార్యలు దశరథునకు లేరు. వీరిలో నెవరికిని శాంత యనుకొమార్త లేదు.

మఱియు నాఁడుబిడ్డ నత్తవారింటికిఁ బంపి యప్పుడప్పుడు మఱలఁ బుట్టినింటికిఁ దీసికొనివచ్చుట లోకప్రసిద్ధవ్యవహారమైయున్నది. కడుబీదవారైనను నాఁడుబిడ్డ నత్తవారింటికిఁ బంపి మఱలఁ దీసికొని రాకుండ నుండరు. అట్టివిషయములో శ్రీరామునివివాహము మొదలగుశుభముహూర్తములకుఁ గూడ దేనికిని శాంత వచ్చియున్నట్లు కనుపట్టదు. తీసికొని రాకపోవుటకుఁ గారణము దశరథునకుఁ గూఁతునందుఁ బ్రేమాభావమా? లేక ధనాభావమా? కూఁతురున్న నట్లెన్నటికిని జేయఁజాలఁడు.

మఱియు శాంతను దశరథుఁడు రోమపాదునకు దత్తతగా నిచ్చె ననుట యసంభవము. ఏలయన- లేక లేక వార్ధక్యమున జన్మించిన యొక్కకూఁతు నన్యుని కెట్లుదత్తతగా నివ్వఁగలఁడు. చాలమంది సంతానముఁ గలవాఁడైనను నీయఁజాలఁడు. లోకమున నెట్టిబీదవాఁడైనను దుదకు బిచ్చమెత్తుకొనువాఁడు కూడ నొక్కకూఁతు నన్యులకుఁ బెంచుకొనుట కీఁజాలఁడు. అట్టితఱి సకలభూమండలము నేకచ్ఛత్త్రముగఁ బరిపాలించుచు, రఘుకులాన్వయచంద్రుఁడై పాకశాసనాది బృందారకులచే నెన్నఁబడిన ప్రతాపముఁ గల దశరథుఁడేడ! లేక లేకఁ గలిగినయనుంగుఁగూఁతు నితరులకు దత్తతగా నిచ్చుటేడ! ఎన్నటికి నట్లు సంభవింపదు.

"దశపూర్వేషాం దశాపరేషాం మద్వంశ్యానాం సర్వేషాం పితౄణాం నరకాదుత్తీర్యత్వై సానకం విష్ణులోకే నివాససిద్ధ్యర్థం శ్రీలక్ష్మీనారాయణప్రీతయే సాలంకృతకన్యాదాన మహం కరిష్యే" అని మహాసంకల్పముతోఁ గన్యాదానము స్వయముగఁ జేసికొనక యిరువదితరములవారిని దరింపఁ జేసి స్వర్గలోకనివాసము నిచ్చు కన్యాదానమును విడనాడి దశరథుఁ డేకపుత్త్రికయైనశాంతను దత్తతగా నిచ్చునా? ఎన్నటికి నీయఁడు.

కావున శాంత దశరథుని కొమరిత యెన్నటికిని గానేరదు. రోమపాదుని కుమారి యనియే చెప్పవలయును.

వాల్మీకిరామాయణమునందుఁ గూడ నిట్లు చెప్పఁబడియున్నది. దశరథుఁడు పెద్దకాలము సంతానశూన్యుఁడై పరితపించుచు నొకనాఁడు వసిష్ఠాది మునీశ్వరులను మంత్రిసామంతాదులను రావించి సభఁజేసి "మహాత్ములారా! నరుని బుత్త్రుఁడే నరకమునుండి ముక్తి నొందించును. కావుననే యార్యులు, "పున్నామ్నో నరకాత్త్రాయత ఇతి పుత్త్రః" అని చెప్పియున్నారు. అట్టిపుత్త్ర

శూన్యుఁడనై "అపుత్రస్య గతిర్నాస్తి" యనునట్లు గతిలేక నరకకూపమునఁ బడవలయునా? లేక పుత్రప్రాప్తికే మైని సాధనమున్నదా యని వారలనడిగెను.

అప్పుడు వసిష్ఠాదులు "మహారాజా పుత్రకామేష్టిని జేసిన నీకుఁ దప్పక పుత్రప్రాప్తి కలుగు నని చెప్పిరి. దానికి సంతసించి దశరథుఁడు వారల నడిగి యాగమునకుఁ గావలసిన సంభారముల నన్నిటిని సిద్ధముచేయ నారంభించెను. ఇంతలో నొకనాఁడు సూతుఁడు రహస్యముగ దశరథునితో "మహారాజా! నీవు పుత్రులు లేక దుఃఖించుచుండఁగా నాకాలముననే రోమపాదుఁ డనురా జుండుననియు, నొకప్పు డాతనిదేశ మనావృష్టిచేఁ బీడింపఁబడు ననియు, నట్టితఱి నాతనికి శాంతయను కుమారిక యుండు ననియు, నామెను విభాండక సుతుఁడైన ఋష్యశృంగున కిచ్చి వివాహము చేయఁగా ననావృష్టి నివారణ మగు ననియు నప్పు డారోమపాదుని యల్లుండైన ఋష్యశృంగునిఁ దోడ్తెచ్చి పుత్రకామేష్టిఁ జేసిన దశరథునకు సంతానము కలుగు ననియు సనత్కుమారులవారు చెప్పియున్నారు. కావున ఋష్యశృంగుని యాగమునకు రావింపుఁడు. అప్పుడు మీకు సంతానము కలుగు"నని సూతుఁడు చెప్పఁగా విని దశరథుఁడు సంతసించి వెంటనే రోమపాదుని రావించి యంతయుఁ జెప్పి యాతనిచే శాంతను ఋష్యశృంగున కిప్పించి వివాహముచేయించి యాతనియల్లుఁడైన ఋష్యశృంగుని రావించి యాగముఁ బూర్తిచేసెను. ఇట్లుండఁగా శాంత దశరథుని కుమారిక యనుట యెట్లు?

మఱియు నీవిషయమే భాస్కరరామాయణములోఁ గూడ నిట్లున్నది. ఈయర్థము కలపద్యమును గ్రింద నుదాహరించుచున్నాను.

సీ. ఏకాంతమున సూతుఁ డిట్లను దశరథుఁ గనుఁగొని భూమీశ కశ్యపునకుఁ
దగ విభండకమునితనయుఁడై పుట్టెడి నామునీశ్వరునకు ననఘమూర్తి
చిరపుణ్యుఁడగు ఋష్యశృంగుఁడుపుట్టెడు రోమపాదుండనుభూమివిభుఁడు
జనియించికూఁతునామునికిచ్చి నెమ్మదిఁ దనయింటనిడుకొనితనరఁగలఁడు

నీవతనితోడఁ జొత్తును నెఱయఁ జేసి, యతనిఁ బ్రార్థించి యారాజునల్లుఁడైన
ఋష్యశృంగునిఁదోడ్తెచ్చిఋషులుమెచ్చ,బుత్రకామేష్టిఁ జేయించిపుణ్యమహిమ.

ఇట్లుండుటచేతను శాంత జన్మవృత్తాంతము రామాయణమునం దెచ్చటను గానఁబడకుండుటచేతను, రోమపాదునిఁ బ్రార్థించి యతనియల్లుఁ డైన ఋష్యశృంగునిఁ దోడ్తెమ్మని చెప్పుటచేతను దశరథునికి శాంతయను పుత్రిక లేదని చెప్పుటయే యుక్తము. ఎటులైనను శాంత జన్మవృత్తాంతము ప్రమాణ గ్రంథములం దెచ్చటను విపులముగ వ్రాయఁబడియుండలేదు. నేనీవ్యాసమును జిజ్ఞాసచే వ్రాయుచున్నాఁడను.

గ్రంథస్వీకారము.

నీతిచంద్రిక:—శ్రీపరవస్తు చిన్నయసూరిగారు రచియించినది- చిన్నయసూరిగారు 1853 సంవత్సరమున మొదటికూర్పుగాను 1856 వ సంవత్సరమున రెండవకూర్పుగాను ముద్రించి ప్రకటించిన మూలగ్రంథమునుబట్టి యీ రెండుకూర్పులలో నున్నట్లుగా నిపుడు బ్ర॥ రావుసాహేబు గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారిచేఁ బ్రకటింపబడినది 16 పుటల ప్రస్తావనలో నీపుస్తకమును గుఱించి విశేషములు వ్రాయఁబడియున్నవి. వెల రు 0-8-0 పర్లాకిమిడిలో శ్రీ రామమూర్తి పంతులుగారియొద్ద దొరకును.

(2) లేమొగ్గ—కందుకూరి రామభద్రరావుగారు రచించినది. అర్చన, హిమవంతము, భాస్కరోదయము- ఈరీతిగా 18 ఖండకావ్యములు గలవు. అన్నియు గీతపద్యములు- ఇందుఁ గొన్ని గృహలక్ష్మిపత్రికలోఁ బ్రకటింపఁబడినవి. అందం దచ్చుపొరపాటులును చేతిపొరపాటులును గలవు. వెల తెల్పఁబడియుండలేదు. రాజవరములోఁ గవిగారియొద్ద దొరకును.

(3) సుమవల్లి—కవిమిత్రులు రచించినది- 35 పుటలలోఁ దెనుఁగున నింగ్లీషున ఖండకావ్యములు గలవు. ఈకావ్యకర్త లగుకవిమిత్రు లందఱును కాకినాడ కళాశాలలోనివిద్యార్థులే. మంచిదళసరికాగితములు, చక్కని యచ్చు, అపూర్వకల్పనలు, నిర్దుష్టరచన-యీపుస్తకమునఁ గలదు. కళాశాలలోని యాంధ్రోపాధ్యాయులును నాంగ్లోపాధ్యాయులును దమశిష్యులను బ్రోత్సహించుటచే తనే యీచిన్నిపొత్తము వెలువడినది. కవితాప్రసూనము, వెన్నెలరేయి, రాధపిలుపు, నెలపొడుపు-ఇత్యాది, యనేకఖండకావ్యము లిందున్నవి. వెల 0-6-0.

(4) శ్రీమదాంధ్రకార్తికమాహాత్మ్యము- (పురాణము) పడమటిగోదావరిజిల్లా కొవ్వూరుబోర్డుహైస్కూలునం దాంధ్రపండితు లగు బ్ర॥ అనిపెద్ది జగన్నాథశాస్త్రిగారియాంధ్రీకరణము. 169 పుటలు, నాలుగాశ్వాసములు. ఆంధ్రగీర్వాణముల రెంటను జాల నిర్దుష్ట మగుపద్ధతిని శాస్త్రిగారు రచియించిరి. ఈపురాణము కార్తికమాసములో మోక్షపరులు చదువఁదగినది. రెండుపద్యములు మచ్చుచూడుఁడు—

మ. హతకామాద్యరివర్గుఁడై విపులభక్త్యన్వితుఁడై సర్వవ
స్తుతతిన్ శ్రీహరిగాఁ దలంచుచు సముద్భూతప్రమోదాశ్రుపూ

రితనేత్రుండయి నృత్యము సలుపుచుఁ శ్రీవల్లభుం బాడు న
య్యతికిఁ బోనము వెట్టె నయ్యమ నమస్యల్పెక్కు గావించుచుఁ - 72పుట
చ. అతఁ డొక బ్రాహ్మణోత్తమున కప్పిడెఁ జాలధనంబు వత్సర
త్రితయ మతిక్రమించెను తదీ ధనమిప్పుడ తెమ్మటంచు ధూ
క్రతుభుజ నన్యదేశమునఁ గాంచి నిరోధమొనర్ప విప్రుఁ డు
న్నతిఁ దలపోసి యిట్లని మంజులవాక్చతురత్వ మేర్పడఁ. 80 పుట.

పుటలమీఁద నాశ్వాసచిహ్నములును బద్యములకు సంఖ్యయును లేకుండుటచేఁ గొంచెము చదువు వారికి సౌకర్యము తక్కువగా నుండవచ్చును. వెల రు 1-0-0.

(5) నిర్వచనభారతగర్భరామాయణము — గ్రంథకర్త - గుంటూరుజిల్లా గురజాలనివాసులు మ॥ రావిపాటి లక్ష్మీనారాయణకవిగారు. ప్రతిపద్యమునందును భారతకథయు రామాయణకథయు వచ్చునట్లు చెప్పుటలోఁ బింగళి సూరనార్యుని రాఘవపాండవీయాదులు మన మెఱిఁగినవియే- ఇది యట్టిది కాదు. ఇందు రామాయణార్థమిచ్చు శ్లోకపద్యగర్భమందు భారతార్థమిచ్చు గీతమో కందమో బైలువెడలుచుండును. "ఇట్టి కష్టతరమగురచనకుఁ బూనుకొన్న యీకవి రచనలో నావిన్నయంతలో వ్యాకరణాదిదోషములు లేకమును గానవచ్చుటలే" దని శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారును—"ఈ ప్రయత్నము మున్నెవ్వరును జేసియున్నట్లు నాయెఱింగినంతదనుక గనఁబడదు. ఇది విశ్వామిత్రసృష్టివలెఁ గాక శతానందసృష్టివలె సకలజనానందకరము" అని జనమంచి శేషాద్రిశర్మగారును సదభిప్రాయముల నిచ్చియున్నారు. ఒక్కమచ్చుపద్యము.

సీ. మందరబోధ రామవనవాసము వదునాలుగేండ్లు భరతపాలనమును
ధవు వేఁడి తాటకా(ధర్మరాజసిరిఁబదవడిహరించెఁజూ)తసుమగాత్ర
తరుణికై కవిభుద త్తద్వివరముల మో(దమున; రహిసురోధనమహితకృతి)
ప్రభుమంత్రిసిద్ధంబు (పాయనిధృతితోడఁ జేయించెఁగృష్ణాంశు) శిష్టరాము
శ్రీకి; రప్పించి వానిచే సీతమగని, సర్వముం జెప్పెఁ గైక; కౌసల్యగోడు
గనెవినిన్నవ్వుఁతరాజ్యాధి(కహరణమునుమాన్పఘనుఁడగుహరి)వంశమఁడనుండు
ఇందలి గర్భగీతములో భారతార్థ ()మిట్టి గుర్తులనడుమ నిమిడినది.
గీ. ధర్మరాజసిరిఁ బదవడిహరించె జూ, దమున రహి సురోధనమహితకృతి
పాయనిధృతితోడఁ జేయించెఁగృష్ణాంశు,కహరణము;మాన్పఘనుఁడగుహరి.

అందందు లఘుటీకయుం జేర్పఁబడినది. ఈకవిగారిశ్రమకు భాషాభిమానులుసాయపడి తగినఫలితము నొసంగఁదగును. వెల రు 0-8-0.

(6) ముద్రారాక్షసము—నాటకము. మహాకవి విశాఖదత్తుని సంస్కృతనాటకమునకు బ్ర॥ పాలెపు వేంకటసూర్యగోపాల ప్రధానుల యాంధ్రానువాదము- సులభముగా ననువాదమునందలి మార్గముఁను గనిపెట్టుటకై మొట్టమొదటఁ బ్రత్యంకమున మూలమునం గల శ్లోకముల నిచ్చియున్నారు. అనువాదము చాలస్వతంత్రముగ నున్నది. ప్రథమశ్లోకముఁజూడుఁడు:-

శ్లో. ధన్యా కేయం స్థితా తే శిరసి శశికలా కిం ను నామైతదస్యా
నామైవాస్యా స్తదేత త్పరిచిత మపి తే విస్మృతం కస్య హేతోః
నారీం పృచ్ఛామి నేన్దుం కథయతు విజయా న ప్రమాణం యదీన్దు
ర్దేవ్యా నిహ్నోతు మిచ్ఛో రితి సురసరితం శాఠ్య మవ్యాద్విభోర్వః॥

సీ. భవదుత్తమాంగంబుపయి నెక్కి ధన్యత వెలయు వీరెవరు జాబిల్లిగారు
వీరిపేరిదియొకో వీరిపేరిదియె కా యెఱుఁగినదానవు మఱచితేల
చందురుఁ గాదు నేసుందరి నడిగెద మఱిచందురుం డప్రమాణ మేని
యాబాల్యముగ భక్తి ననుసరించెడుచేటి విజయయే దేవికి విన్నవించు
నిట్టి వక్రోత్తరంబుల నిచ్చుచుండి, పర్వతతనూజనుండి దివ్యస్రవంతి
మఱుఁగుపడఁజేయుటకును నెమ్మదిఁదలంచు,శివునిశాఠ్యం బు మిమ్ము రక్షించుఁగాక

దీనివెల అణాలు ౧౨. కవిగారియొద్ద అమలాపురములో దొరకును.

(7) వేమభూపాలవిజయము:—గ్రంథకర్త బ్ర॥ రావాడ వేంకటరామ శాస్త్రిగారు. బళ్ళారి శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల, ౯వ పుష్పము.

అద్దంకిని రాజధానిగఁ జేసికొని కొండవీడుదుర్గమును బాలించిన ప్రోలయవేమభూపాలునియన్న యగు మాచమహీపాలునికిఁ బౌత్రుఁడును, పెదకోమటి భూపతికిఁ బుత్రుఁడును నగు పెదకోమటి వేమభూపాలుఁ డీకావ్యమునకు నాయకుఁడు, అభినవభట్టబాణుఁడు రచించిన వేమభూపాలచరిత మను గీర్వాణగద్యకావ్యమును బట్టి శ్రీమాన్ ఆర్. వి. కృష్ణమాచార్యులుగా రాంధ్రమున వచనముగ సంగ్రహించివ్రాసిన దాని కిది పద్యరూపగ్రంథము, మూఁడుల్లాసములు, సుమారు రెండువందలపద్యములు, కవనము మృదుమధురముగనున్నది.

గీ. లలితకళలక్ష్మి లావణ్యశేవధి, శాంతిసీమ కాపు సత్యమునకు
దయకుఁ బుట్టినిల్లు తగినమారటపుట్ట, వలయరుంధతిసతికనఁగఁజాలి. 2-3

క. నృపతిదయాంచితమతియై, వ్యపగతభీతులను జేసి వారల నెల్లన్
స్వపదముల నుండఁబనిచెను,విపులస్వపయతోడవుగాదెపేరవరులకున్.2-47

మూల్యము 0-6.0. బళ్ళారిలో దొరకును.

చ. సురపతి గొన్నయశ్వమునుఁ జూడఁదలంచి మదీయబంధువుల్
ధరణిని ద్రచ్చి సాగరముఁ దారు ప్రతిష్ఠ యొనర్చి రిప్డు సా
గర మిట గుప్తపక్షముల గ్రావముల న్నినుఁగూడఁ బంచిరన్
సరసుఁడ త్రోసివేయకు ప్రశస్తునపర్యను శ్రాంతి లేమినిన్. ౫౭

శా. మైనాకంబున నున్నపద్మసరసిన్ మార్గశ్రమం బేగ నా
సీనుండై మకరందధారలను బ్రాశింపన్ బలంబొంది నీ
వానీరాకర శేషముం జన సువేలాద్రిం గనుంగొందువా
పానీయాహతిమార్ద వాన్వితశిలాప్రాచుర్యసత్కూలమున్. ౫౮

ఉ. ఏగిరివజ్జ నీటఁ బడు నీ ప్రతిబింబమె చంద్రునట్లుగా
బాగగు ముత్తెముల్ వెలుఁగుభంబులుగా సురుచిప్రవాళముల్
ప్రేగగు తెక్కలం దునుమ వెల్వడు రక్తపుఁబ్రోవులుంగ భూ
భాగమునందుఁ బశ్చిమపుభాగపుసంధ్య దనర్చుచుండెడిన్. ౫౯

శా. ఏయద్రిం గలకాననం బుదధిబంహిష్ఠోర్మిసంక్రామితా
మేయప్రాథవరత్నవిద్రుమములన్ మేల్పల్లవాఢ్యంబు డై
తేయార్తిన్ సుర లొప్పఁదెచ్చి యటఁ బాఁతింపంగ మందారముల్
బూయుం బుష్పమరందవాసనల నెప్డుం గ్రాలు నాగోత్రమే. ౬౦

మ. మహితం బౌపులినంబునం జెలఁగు శ్రీమద్రాజహంసింబలెన్
మహి లంకాపురి శ్వేతసౌధసితపద్మానంబునం గాంచె దా
బహువాతోచ్చలదుత్పతాకకర యేవాల్గంటి నిన్నుంగనన్
బహుమానించెడునట్లు నిల్చి నెదుటన్ భవ్యప్రణాదంబులన్. ౬౧

———

శ్రీరస్తు.

హంససందేశము.

ద్వితీయాశ్వాసము.

ఉ. ఆకృతిసుందరుల్ శుభవిహారులు చారురవుల్ నశింజలుల్
స్వీకృతశుద్ధగాత్రు సితవేషలు సన్నయనుల్ సుదృష్టులుం
బ్రాకృతవాక్య సన్మధురవాక్యలు మానసగు స్మనోజ్ఞలుల్
ఏకడ దేవభామలు రహిం జెలఁగింతురు నిన్ను సామ్యతల్. ౧

శా. శాపం బిచ్చినఁ జత్తునన్న వెఱచే శాలానిబద్ధాత్మలం
గోపానల్ దనుజుం డొసర్పఁగ లతాంగుల్ నివ్వఁగాల్పంగ దా
మోపంగాఁ దగువారలయ్యు సితవర్ణోత్కృష్టలై భూసుతా
కోపంబే తమరత్నఁగాఁగ నెటనక్కొంద్రో దివౌకస్సతుల్. ౨

చ. మణిమయతుంగశృంగముల మాంసలమైన సువేల మొంది స
గ్గుణ, సురవర్యులందెగడు కోణపనాథుఁడు ప్రోవ నేపురీ
మణి కనకాద్రిపైఁ గలయ మర్త్యపురిం బిలువంగఁ గేతన
ప్రణుతకరాగ్రభావముల ప్రాల్చెననం దగు మండనస్థితిన్. 3

ఉ. వానలువో భవద్విహృతి వైభవయుక్త శరత్తునందు నె
చ్చో నిశ గర్వభావమునఁ జూపినవవ్వ లనంగఁ జంద్రికల్
మానసముల్ హరింప సురమానిను లోడ్చినయస్రు లెచ్చఁగా
నూని శశాంకకాంతములనుండి జలంబులు పాఱుచుండెడిన్. ౪

శా. సీతాశోకహుతాశనప్రథలచే శ్రీవాతపుత్రామితో
ద్భూతం బై నమహాగ్నిచే భసితమై పోల్పెదు నాలంక నా
దైతేయాధిపభీతి నిశ్చితమతిన్ దైత్యేంద్రతక్షోత్తముల్
స్ఫీతంబై యలరన్ సృజింతురు పురాసృష్టిన్ హసింపం గడున్. ౫

శా. ఆలంకాపురిమధ్యభాగమున దేవారాతిసద్మంబు నా
నాలంకారయుతంబుఁ గాంచి ముదము న్నాకామరద్వంద్వముం
గూలం గ్రక్కిన వ్యోమయానముల త్రొక్కుళ్ళందు కారాలయం
బాలోకించి దురంతదుఃఖమును నాహా కాంతు వాక్రుమ్మడిన్. ౬

చ. కనుబామమోడ్పుచేఁ గదలు, గాలిని దేజనసీతభానుఁ డో
యనఁదగు భానునిం గలిగి యున్నిబుతు ల్వెలయుంగ న్నొకటల్

చ. సురపతి గొన్నయశ్వమును జూడఁదలంచి మదీయబంధువుల్
ధరణిని వ్రచ్చి సాగరముఁ దారు ప్రతిష్ఠ యొనర్చి రిపు సా
గర మిట గుప్తపక్షముల గ్రావముల న్నినుఁగూడఁ బంచిరా
సరసుఁడ త్రోసివేయకుము ప్రశస్తసపర్యను శ్రాంతిలేమినిన్. ౫౭

శా. మైనాకంబున నున్నపద్మసరసిన్ మార్గశ్రమం బేగ నా
సీనుండై మకరందధారలను బ్రాశింపన్ బలంబొంది నీ
వానీరాకర శేషముం జన సువేలాద్రిం గనుంగొందువా
పానీయాహతిమార్ద వాన్వితశిలాప్రాచుర్యసత్స్థాలమున్. ౫౮

ఉ. ఏగిరిపజ్జ నీటఁ బడు నీ ప్రతిబింబమె చంద్రునట్లుగా
బాగగు ముత్తెముల్ వెలుఁగుథంబులుగా సురుచిప్రవాళముల్
ప్రేగగు తెక్కలం దునుమ వెల్వడు రక్తపుఁబ్రోవులుంగ భూ
భాగమునందుఁ బశ్చిమపుభాగపుసంధ్య దనర్చుచుండెడిన్. ౫౯

శా. ఏయద్రిం గలకాననం బుదధిబంహిష్ఠోర్మిసంక్రామితా
మేయప్రాథవరత్నవిద్రుమములన్ మేల్వాల్లవాథ్యంబు దై
తేయార్తిన్ సుర లొప్పఁదెచ్చి యటఁ బాఁతింపంగ మందారముల్
బూయుం బుష్పమరందవాసనల నెప్డుం గ్రాలు నాగోత్రమే. ౬౦

మ. మహితం బౌపులినంబునం జెలఁగు శ్రీమద్రాజహంసింబలెన్
మహి లంకాపురి శ్వేతసౌధసితసమ్మానంబునం గాంచె దా
బహువాతోచ్చలదుత్పతాకకర యేవాల్గంటి నిన్నుంగనన్
బహుమానించెడునట్లు నిల్చు నెదుటన్ భవ్యప్రణాదంబులన్. ౬౧

హంససందేశము.

ద్వితీయాశ్వాసము.

ఉ. ఆకృతిసుందరుల్ శుభవిహారలు చారువర్ణల్ సశింజలుల్
స్వీకృతశుద్ధగాత్ర సితవేషలు సన్నయనల్ సుదృష్టలుం
బ్రాకృతవాక్య సన్మధురవాక్యలు మానసగు స్మనోజ్ఞలుల్
ఏకడ దేవభామలు రహిం జెలఁగింతురు నిన్ను సామ్యతన్. ౧

శా. శాపం బిచ్చినఁ జత్తునన్న వెఱచే శాలానిబద్ధాత్మలం
గోపాలన్ దనుజుం డొసర్పఁగ లతాంగుల్ నిప్పఁగాల్పంగ దా
మోపంగాఁ దగువారలయ్యు సితవర్ణోత్పత్తులై భూసుతా
కోపంబే తమరక్షఁగాఁగ నెటనెక్కొందో దివౌకస్సతుల్. ౨

చ. మణిమయతుంగశృంగముల మాంసలమైన సువేల మొంది స
ద్గుణ, సురవర్యులందెగడు కోణపనాథుఁడు ప్రోవ నేపురీ
మణి కనకాద్రిపైఁ గలయ మర్త్యపురిం బిలువంగఁ గేతన
ప్రణుతకరాగ్రభావముల ప్రాల్చెననం దగు మండనస్థితిన్. ౩

ఉ. వానలువో భవద్విహృతి వైభవయుక్త శరత్తునందు న
చ్చో నిశ గర్వభావమునఁ జూపిననవ్వ లనంగఁ జంద్రికల్
మానసముల్ హరింప సురమానిను లోడ్చినయస్ర లెచ్చఁగా
నూని శశాంకకాంతములనుండి జలంబులు పాఱుచుండెడిన్. ౪

శా. సీతాశోకహుతాశనప్రభలచే శ్రీవాతపుత్రామితో
ద్భూతం బై నమహాగ్నిచే భసితమై పోల్పెడు నాలంక నా
దైతేయాధిపభీతి నిశ్చితమతిన్ దైత్యేంద్రతక్షోత్తముల్
స్ఫీతంబై యలరన్ సృజింతురు పురాసృష్టిన్ హసింపం గడున్. ౫

శా. ఆలంకాపురిమధ్యభాగమున దేవారాతిసద్మంబు నా
నాలంకారయుతంబుఁ గాంచి ముదము న్నాకామరద్వంద్వముం
గూలంగ్రుక్కిన వ్యోమయానముల త్రొక్కుళ్లందు కారాలయం
బాలోకించి దురంతదుఃఖమును నాహా కాంతు వాక్రుమ్మడిన్. ౬

చ. కనుబొమమోడ్పుచేఁ గదలు, గాలిని దేజన సీతభానుఁ డో
యనఁదగు భానునిం గలిగి యున్నిబుతు ల్వలయుంగ న్నొక్కటన్

జనకజశోకవహ్నిఁ గనుజత్వమునొందు నశోకము ల్వెలుం
గ ననిలజప్రచారమునఁ గందిననిష్టుటమర్రు భజింపుమా. ౭

ఉ. ఆతరువాటి నాకసమునందు ముదంబున నున్నయండజ
వ్రాతముతోడ మండలము వాఱుచు నట్టిటుఁ గాంచిన న్మహీ
జాతకు గుర్దశ న్నుఖ మొసంగెడి బంధువు స్తంబసక్తభూ
పాతతి శింశుపాతరువుఁ జయ్యనఁ గాంచెకు సౌమ్య యచ్చటన్. ౮

మ. చెలికాఁడా, తరుమూలమందు నవనక్షేత్రంబునంబుట్టి యే
స్థలమం దున్నను డ్రాసహీన మగుచున్ సామర్థ్యసంపత్తిచే
నలకాలంబున వీర్యశ్శుల్కమున స్వాయత్తంబు నైరెయొప్పు దో్శ
తలరత్నంబు దినేశవంశగతరత్నం బప్పు దృశ్యంబగున్. ౯

శా. ఆమీనాక్షియు నానతభ్రువయు నాయత్యంతసత్త్వశ్రి యా
హేమస్వచ్ఛవరాంగి యాసుకుచభారేమన్నమత్తన్వి యా
భామారత్నము వేదిమధ్యయు భవత్రాపగల్భ్యసంచార నా
ప్రేమస్థానపుఁగన్నుఁ జక్కఁదనపు న్వేడేలు వేల్పుం బలెన్. ౧౦

మ. అతిమోహంబున బాధనొందుచునో క్షేమాయత్తవార్తం బత
త్తతికిం జెప్పుచునో మదర్థముగ భద్రప్రాప్తి దవ్వంచు నం
తతముం దెల్పునిమిత్తము ల్గలుగ నేత్రవ్యాప్తబాష్పంబుతో
సతి యీదిక్కును జూచుచుండఁ గనో హంసా నీకుకంటం బడున్. ౧౧

శా. భావింపంబడునో రఘూద్వహుని శుంభద్గాత్రసంస్పృష్టి లే
దో వాక్రువ్వఁగ భూషణవ్రజము నెంతోవల్లుచుం గాని యా
భావోద్భూతసుఖంబు మానసమున న్భావించుచుం గాని యం
దావర్తించును సీత కీదృశగతిన్ దైవంబె కల్గించెఁగా. ౧౨

ఉ. మాలనియింటఁ గాయుసుకు మారమనోహరకౌముదిం బలె
న్నీలవిపావనీజవన నీతసురద్రుమశాఖయుం బలెన్
బాలిశుసన్నిధి న్నుడువుపండితసత్కవిసూక్తియుంబలెన్
బాలను మైథిలిం దలఁతు బాధితఁగా నసురాలయంబునన్. ౧౩

శా. వానం గుందినపద్మినీలతవలెన్ వ్యర్థంపుఁబల్లుంబలెన్
హీనానేకవమైనధేనుకవలెన్ హీనార్థమాక్సోర్తినా
గానం బంకిలమామృణాల మన నేఘుచ్ఛన్నచాంద్రింబలెన్
దానిర్లజ్జ ద్వితీయమాక్షి హరినధ్వన్యంకువ ట్లొప్పెడిన్. ౧౪

చ. స్మరశరభీతిపోవ మును మామకదేహముఁ గాఁగిలించుచో
వెరవని యెంచి భూషణముఁ బెట్టిన డస్సియు నంగరాగముం
జెరచెరఁ బూయ ఖేదమును జెందుచుఁ గష్టము నం స్మరింపను
ర్భర మగునంగకంబుల ధరాజనయిత్రిని గాఁగిలించెసిన్. ౧౫

చ. కరమున మాటిమాటికి నిగారపుటుంగర మస్మదీయమున్
ధరణముసేయఁగాఁ బులకితం బగునంగముఁ దాల్చి మానికం
బరయఁగ లేనియాఁదలను నంగజుకాఁకలఁ వేఁగు పత్తుచో
పరితలమందు నద్దికొని పల్మఱుఁ గన్నులు మోడ్చుచుండెసిన్. ౧౬

మ. అనసూయాసతి మాతృతుల్య మును పే యత్యంతపుణ్యార్జితం
బనఁగా నొప్పిన దివ్యగంధమును దేహంబందుఁ బూసెన్ స్థిరం
బనుకూలంబుగ సీత కాయువతి ధారాకార నేత్రాంబువుల్
స్తనయుగ్మంబుపయిం బడం బిదప నా సౌగంధ్యముం బాసెడిన్. ౧౭

శా. చేతిన్నించుట మున్ను జిక్కుఁగను నా చేబద్ధమౌ స్తచ
వ్రాతంబు న్నతి దేహగంధరతి నూర్ధ్వం బెత్త భామిన్ రమా
నూతిం బూజరొనర్ప బంధురముల న్సొంపారుచున్ దేవతా
వ్రాతప్రేషిత మైనమంజరివలెన్ భాసిల్లు వీక్షింపఁగాన్. ౧౮

ఉ. వానరు లద్రినుండి సజవంబునఁ దెచ్చిన యుత్తరీయపున్
జానున నొప్పుదాని నినుసంగతిఁ జేసిన హంసిరూపులం
బూనినదాని బాలరవిపొల్పున నొప్పినవస్త్రరాజముం
బూనిన సీత సంజమెఱుపుం గనుచంద్రుని లేఖఁ బోలెడిన్. ౧౯

మ. చనుమార్గంబును దెల్పనో యనఁ బదాబ్జాతంబునందుండి భూ
మిని భ్రష్టంబయి హంసరావ మగు నామేల్దక్షిణోన్నూపురం
బునకుం దుల్యము నూరులం బదముఁ బెంపుంగూర్చి నాహస్తమం
దెనయం గూడెడి వామనూపురము నెంతేఁ జూచుఁ గొమ్మన్ వ్యథన్. ౨౦

ఉ. వాడినవృక్షపల్లవనిభంబులు నుజ్ఝితభూషణ ప్రసూ
నేడిరముల్ ప్రతీకముల నెంతయు నొప్పి శరీరకాంతిలో
నీడలుగా లతల్బెరయ నెట్టనఁ గాఁకలఁ గించిదూనమై
పాడఱు సీత దానవనిబద్ధసునందనలక్ష్మికై వడిన్. ౨౧

ఉ. మానసబాహ్యవృత్తులను మాన్పఁగ నింద్రియసన్నిరోధముం
బూని మనీష నాపయిని బొందఁగఁజేసి యనన్యలభ్యమా
ధ్యానవిరూఢి సంచలతనందని యోగము మన్మథాగమా
ధీనత నభ్యసించు నతితీవ్రత జానకి యంచు నెంచెదన్. ౨౨

ఉ. కాటుక లేనికన్నులు వికాసము లేని ముఖాంబుజంబు నా
రాటము సేయు శ్వాసము భరంబగు బాష్పము భర్తృసంగతిన్
గాటపుఁబల్వరింత గలుగ న్విధిచే నియమింపఁగాఁబడెన్
బోటి కృశాంగి నాచెలిమిఁ బొందుటచే మదిఁ దత్తటించెడిన్. ౨౩

మ. అలసీతాసతి దుర్భరంబయిన దీనావస్థనుం గాంచి లో
న లలింబుట్టిన శోకవేగమును బూనన్శక్యమే నీకు నా
కలభుగ్జాతిని రావణుంబలెను దుర్భావంబుఁ గై కోక ని
ర్మలధర్మంబునఁ గూడువారు దయతో రాణింపకుంద్రే భువిన్. ౨౪

మ. వికటస్థం బగు దీర్ఘిక న్మిగులఁ బానీయంబులం ద్రావి నీ
సకలాయాసము పాయ నచ్చట నివాసంబుం దగంజేసి మా
మకవాక్యంబులఁ దెల్లవాఱ వినిపింపంజేయుచున్ రాత్రి నీ
వకలంకస్థితిఁ బుచ్చు రాక్షసులు నిద్రాసక్తులై యుండఁగాన్. ౨౫

శా. మార్గాయాసముఁ బాపుగంధవహముల్ మన్నించి నీవ న్నభో
మార్గంబందలి వెన్నెల ల్పులినసీమం గ్రాల నిద్రించుచున్
దార్గళ్యస్థితపద్మకోరకమిళిందధ్వానముల్ రేఁగ నై
రర్గళ్యంబుగ మేలుకాంచి యటఁ గార్యంబు న్విచారింపుమా. ౨౬

చ. కదలెడిపల్లవంబులను గ్రాలెడిశింశుప నెక్కి సీతకు
న్మదమలరంగఁ గంటఁబడి పుష్పధనుర్ధ్వని తీవ్రమైన నీ
రొద యుకుగంగఁ బ్రేయసి నిరూఢతమోవృతచిత్త లేపుమా
మొదల రఘూద్వహున్ జనకభూపతివర్ణన నొప్పఁ జేయుచున్. ౨౭

శా. వీరశ్రీవరులైన శూరులకు నుఃస్వభ్యర్చ్య తచ్ఛాభరదన్
స్వారావంబునఁ దెల్పుయుద్ధసమయం బంచేమహాహంసమో
యారాడ్ఢంసను నీపతిప్రియుఁడ దీర్ఘాయుస్సమేతుండు నీ
గారాబంబతి క్షేమవార్త యనుపంగాఁ గాంత నేవచ్చితిన్. ౨౮

ఉ. నాకథఁ జెప్పు నిన్ను నిమినాథతనూజ ముఖాంబుజాతమున్
శోకయుతంబు నెత్తి గడుసుందనమేది మనోముదామృత

స్తోకము సాహచర్యమున శోభిలి రక్తములైన తన్మిపూ
రేకుల మైత్రిచే వెలయుదృష్టులతోఁ గడుగారవించెదిర్. ౨౯
చ. దశరథుముద్దుఁగోడల వదాతగుణంబున నొవ్వ నిన్నుఁ గాం
చి శమితచిత్తయౌచు సురుచిం గని శుక్లపుఁజంద్రరేఖనా
విశదముఖంబున న్నవ్వఁగ వేడుకఁజెందెడి నాదువార్తల
న్వశగత కాంతవార్తయును భామలకు న్మదమొప్పఁ గూర్పదే. ౩౦
ఉ. చెప్పుమ యిట్టు లాపయి సజీవుఁడు నీదగుభాగ్యరేఖచే
నిప్పుడు కోసలేంద్రుఁడు వచించెను క్షేమము నిన్ను మంగళం
బెప్పుడు రాద్య లేపగిది చిహ్నముల న్నియతంబు శ్రేయమా
రొప్పెడిలక్షణంబుల మహోన్నతలక్ష్మివిగాను నీవిగార్. ౩౧
శా. ఏరామామణిమండనక్రియయు ముక్నెవ్వాని కాలస్యమై
భారంబయ్యెను దైవ మాయబల ద్వీపస్థాలయుం జేయ నే
త్రారోపం బొనరించి దగ్గఱనె యున్నట్లు ల్విచారించునో
యారాముం డిటువల్లుచుండె సుఖమై యంబా మహాస్యంబునర్. ౩౨
మ. ఘనమైత్రీవివశత్వభావమును జక్కంబూని భోగింపఁగా
ఘనకాలింగనచుంబనాదికముల న్నాతెర్ క్షణంబుం బలెర్
మునుపాశర్వరి యిప్పుడో మనవసంభూతాధికక్రీడలన్
ఘనదీర్ఘంబయి క్షీణతం గనక యో కాంతామణీ క్రాలెడిర్. ౩౩
చ. స్తనకలశోత్థ టోష్ణములఁ దద్దయు నిర్జితమై వియోగమం
దున నవకాశమొంది కడుదుండగ మప్పుడ పూనునట్టిదై
యనయము కుంద వాసనల నన్నిదెసల్ సురళించునట్టి దై
యనిలము త్వన్ముఖాప్తముగు నబ్జముతో నను దీనుఁజేసెడిన్. ౩౪
ఉ. తేనెలఁగూడి ప్రోషితలతిండిఁ జెలంగి యమోఘవర్తనం
బూను మనోజబాణముల నొవ్వగ దిక్కుల నావరింపఁగాఁ
బూను వసంతు సీతకడఁ బోకుమటంచు వచించె రాముఁ డం
తో నతిఁగన్న మూర్ఛమున నొత్తుథయంబునఁ దృక్తచాపుఁడై. ౩౫
మ. కెలనం బర్విడుకోకిలారవములం గీపెట్టు శబ్దంబుతో
నలకవ్వంపుమలం బొకాలి మెయిపై హత్తించి మల్లీసుమం
బులధూళిన్ భ్రమరంపునం కెలలతోఁ బొల్పారునా తెమ్మెరల్
మలయర్ లక్ష్మణుఁ డార్తుఁడై తిరుగ నన్మాన్పె న్నభస్స్వత్స్మృతి. ౩౬

మ. అతివా ? నీకడ మంజులప్రసవ ముద్యద్దీప్తి నొప్పం గరం
జతరుల్ లాజమనోహర ప్రసవముల్ సల్లంగ నీపెండ్లి దా
వితముం దోఁచిన మందబుద్ధినగు నేఁ బృథ్వీశు నేమందు నా
క్షితిపుం డేమను నంచు ఖేదము మనస్సీమం జనింపింప వే. ౩౭

శా. గాలిన్ రాలినయత్రి మల్లికల సద్గంధావృతం బైన యా
శైలాగ్రంబున దైత్యభీతితొలఁగన్ జాయాసమాశ్లిష్టమై
మేలుంగన్న మయూర మాచపలయ స్మేల్ఘోణము న్రాయ గ
ర్జాలోలుండగు మేఘుచే నటనమారంభించు హృద్యంబదే. ౩౮

చ. అచలగుహాంతరధ్వనులె యార్తరవంబుగఁ దావసంగతిం
బ్రచలితమైన నీజనని బాష్పసమేత నొనర్చి నీటుచేఁ
బ్రచురసుమేఘతాపమున బాధితు నగ్గని మేఘపంక్తులాఁ
గిచదలఁ జేయుకోదన మొగిం గడునబ్బురమై ప్రవర్తిలున్. ౩౯

మ. తనుసంస్పర్శము వాయువందు శశిపై త్వద్దృష్టి సంస్పృష్టి భూ
మిని నేకాలయవాన మీజగతిపై మేలొక్కశయ్యాస్థితిన్
మినుకుం జుక్కలనొప్పు నాకసమునన్ మేల్చట్టధర్మంబు నేఁ
గనుచున్ దుర్విధిచేత దవ్వయిన నిన్గాంతా సమీపించితిన్. ౪౦

శా. నీనేత్రంబులచెల్మిఁ గాంచి జలజానీకంబు సంఫుల్లమై
జానుం గూర్పఁగఁ గాలయోగ్య మగుసత్సన్నాహముం గూర్చుచు
న్నేనల్వోఁదగుత్రోవఁ జూపుచు శరచ్ఛ్రీ నన్ను శుభ్రాశయై
మోనాతీ పురికొల్పుచున్నది భవద్వ్యక్తస్థలిం జేరఁగన్. ౪౧

శా. తాతాదేశముచే స్వసోదరునిపైఁ దద్రాజ్యమర్పించి నేఁ
బూతారణ్యముఁ జేరనే సతి పురంబుం బాసి నన్జేరె నా
స్ఫీతోరస్థలిఁ బవ్వళించి స్వభుజాశ్లేషంబునం గ్రాలు నా
సీతన్నిన్నుఁ ద్యజించి దూరమున నాజీవంబు దుఃఖించెడిన్. ౪౨

మ. జలధిన్ బర్వతపంక్తితో నా విశిఖాసారంబుతో నేన్ ఘటిం
చిలలిన్ సేతువుదాఁటి వానరులు విచ్ఛేదింప లంక న్నుమం
బులయు ట్లల్పదినంబులన్ దనుజులం బోకార్చుచున్ లక్ష్మణుం
డెలనాఁగా కడునించు నీచెవులలో నింపౌ ధనుర్ఘోషమున్. ౪౩

ఉ. రావణుమౌళిమంజరుల రాల్పఁగఁ దద్గత వైరబంధముం
బోవఁగ నాకసంబునను బోమెడిపువ్వక మొక్క భూమికి

న్నీవును నేను బోయి యట నిర్మలమానికృతాభిషేకమున్
దేవి వహించి మున్ను మదినించినకోర్కులఁ దీర్చికొందమో. ౪౪

మ. ఖరునిం దొట్టి సమస్తరాక్షసుల లంకానాథసంకాశులం
దరలం జేసి జయంబు గైకొని జనస్థానంబు నేవీడి రా
వరశస్త్రక్షతముల్ భవత్కుచయుగవ్యాప్తమ్ము నొన్నఁక సా
దరసంశ్లేష మొనర్చి కప్పితివి కాంతా ? దాని లోనెంచుమా. ౪౫

చ. మును శచి పక్షపాతుల నపూర్వములం దలపోసి శూలపా
ణిని నెడఁబాసి దుఃఖముల నివ్వెఱపడ్డ గిరీంద్రపుత్రికన్
మనమున నెంచి దేహము శమంబునఁ బ్రోవు మదీయజీవితం
బునకును భర్తకై వ్యసనముం గను టాండ్రకు శ్లాఘ్యమేకదా? ౪౬

మ. సహజస్నేహము గల్గుబంధుఁడవు నీసాహాయ్యంబు మత్కార్యముం
బ్రహరింపందగు నట్లొనర్పక ఫలవ్యాసక్తమై యొప్పెడిన్
సుహృదుం డైననలేంద్రువార్తఁ గనిము న్నూరుల్ ఫలోపేతఁగా
బహుశుద్ధాత్మల కార్తరక్షణమె భవ్యంబౌ వ్రతం బండ్రిలన్. ౪౭

చ. జనకతనూజ నిప్పగిదిఁ జల్లనిపల్కుల జీవయుక్తఁగా
నొనరిచి భానువంశజుల యొప్పగు స్నేహము వృద్ధిసేయుచున్
వనజనివాసినిం గలిసి వర్తిలు విష్ణునిమ్మాడ్కి లోకముల్
పనివడి సంచరింపు మనవద్యమరాళినిఁగూడి సౌమ్యుఁడా. ౪౮

ఉ. వాచిక మిట్టులంపి రఘువంశజుఁ డబ్ధినిఁగట్టి తత్సృతిన్
గోచరమైనలంకఁగని కోఁతులతో దశకంఠుఁ గూల్చి సీ
తాచపలాక్షిఁగూడి స్వగతంబుగఁ జేయుచుఁ బాదుకాప్రభు
త్వోచితరాజ్యలక్ష్మిని నయోధ్య ననాథను జేసె వేడ్కతో. ౪౯

ఉ. విద్దెలశిల్పి నాఁబరఁగు వేంకటసత్తవిచేతఁ గ్లృప్తమై
పెద్దయు శ్రేయమిచ్చునది వింతవిచారపుసానరాపిడిన్
శ్రద్దన వెల్గురామునుడిరత్నము హంస మహీజమిత్రముం
బెద్దలు జ్ఞాననేత్రమును విచ్చి చెవిం బరికింత్రుగావుతన్. ౫౦

సంపూర్ణము.

ప్రార్థన.

శా. శ్రీరాముండు మనోజ్ఞవేషుఁడు బుధాశీర్వాదపాత్రుండు దు
ర్వారామేయపరాక్రముండు వినుతవ్యాపారుఁ డంభోధిగం
భీరుం డార్తజనావనవ్రతుఁడు పృథ్వీనాథరత్నంబు సం
సారాంభోనిధిపోత మెల్లపుడు మోక్షంబిచ్చి మమ్మేలుతన్. ౧

మ. ఉరుకౌండిన్యసగోత్రసంభవునిఁ గల్లూర్యన్వయాబ్ధిక్షపా
కరునిన్ వాదవినిర్జితాఖిలబుధున్ గంగాధరాభ్యర్చనా
భరణున్ శిష్యవితీర్ణసత్ఫలుని దుర్వారాంధ్రగీర్వాణవా
గ్గురునిన్ వేంకటరామశాస్త్రిగురు హృత్థ్యానంబునందుంచెదన్. ౨

సీ. కరము గుప్తార్థప్రకాశిక యొనరించి సూరిసూరిత్వంబుఁ జూపె జగతిఁ
బత్త్రికావాద మొప్పఁగ జేసి పండిత దిగ్వారణంబులఁ దెరలఁజేసె
నవ్యభాషాస్థపదాళి కర్థము సెప్పి వైయాకరణతను బాదుకొల్పె
బహుపూర్వవిశ్రుతభవపత్రములఁ దెల్పి తనకున్న మేధావితనముఁ జూపె,
ఆంధ్రసారస్వతపుసభయందు వెలయ,మహదుపాధ్యాయబిరుదసమ్మానమందె
నతులగౌరవభాజనమై జగమునఁ,గ్రాలెఁ గల్లూరి వేంకటరామశాస్త్రి. ౩

సీ. ఆయన కడనేను నమరభాషాభ్యాస మొనరించుటకుఁ బోకమునుపె యతఁడు
తెలిఁగించె మేఘసందేశంబు గవులన దానికీడగునట్టిదాని రుచుల
హంససందేశంబు నాంధ్రీకరించుచుఁ బద్యంబులను నన్ను వ్రాయుమనియె
నిరువదితొమ్మిది విరచించి పద్యముల్ మానెను గారణం బేనెఱుంగ
నంత గురుఁడ స్తమింపఁదదాత్మజుండు,రామచంద్రుండు గైకొని గ్రంథసమితి
వచ్చినాకిచ్చియిట్లువాక్రుచ్చెనీదు,గురుకృతగ్రంథశేషంబుగూర్చుమనుచు. ౪

చ. అనినఁ దదాజ్ఞ మద్గురునియాజ్ఞగ నెంచుచుఁ దత్కృతంబుగాఁ
బొనరిచి పొత్తమంతయును బూర్తి యొనర్చితి గాని తద్రసం
బును బదసౌష్ఠవంబుఁ బలువుందన మిందు లభింపఁగల్గునే
ప్రణుతసరోజహారమును వ్రాసిన సౌరభ మెట్టు లబ్బెడిన్. ౫

సీ. పశ్చిమగౌతమీభాగంబునందున్న నిడదవోల్గ్రామంబునికటమునను
భాసిల్లుచుండిన బాఁపనగూడెంబు గాఁపురంబుగనున్న త్ర్యాసురుండ

శుక్లయజుర్వేదశోభితచిత్తుండఁ గౌండిన్యమునిగోత్రమండితుండఁ
గోదూరి యచ్చన్నకును వేంకమాంబకుఁ బుత్రద్వితీయుండ భూరియశుఁడు
వల్లయార్యుండు గణపతి భ్రాతలుగను, బుట్టినాఁడను దక్షిణామూర్తిశాస్త్రి
యనెడివాఁడను బాండిత్యమల్పమైనఁ, దెలుఁగుఁ జేసితిహంససందేశమభవ ౬

క. గురుకృతపరిశిష్టంబును, గురుతనుజనియోగమునను గూర్చితి దీనిం
గరుణించి విలోకింపఁగ, గురుకవిబుధపుంగవులను గోరెద నతితోన్. ౭

క. కానబుధోత్తములారా?, దీనం గలదోషములను దిగవిడిచి గుణా
ధానముఁగావింపుం డని, నే నతులొనరించువాఁడ నిరతము మీకున్. ౮

బుధవిధేయుఁడు,
కోదూరి దక్షిణామూర్తిశాస్త్రి.

శ్రీవేదాంతదేశికులు.

ఈ హంససందేశకావ్యమును రచియించినకవి శ్రీ వేదాంతదేశికులు. ఈయనకే వేంకటనాథుఁ డనియుఁ బేరు. శ్రీమద్రామానుజాచార్యుల యనంతరము సంస్కృతమునందును, తమిళమునందును బెక్కు గ్రంథముల రచియించి విశిష్టాద్వైతమతమును బోషించెను. కేవలము మతగ్రంథములే గాక కావ్యాదుల రచియించుటచే నీతఁడు సర్వతంత్రస్వతంత్ర, కవితార్కికసింహేత్యాది పెక్కు బిరుదనామముల వహించెను. చరిత్రకారు లీతనికాలము, క్రీస్తుశకము, 1268-1369 యని నిర్ణయించియున్నారు. అందుచే విద్యానాథాదులకు సమకాలికుఁ డని మనమూహింపవలసియున్నది. మఱియు రసార్ణవసుధాకరకర్తయు వేంకటగిరిసంస్థానాధీశుఁడు నగుసర్వజ్ఞసింగమనాయకుని తాతయగు సింగభూపునికొఱకు సుభాషితనీవి యను నీతిగ్రంథమును, తత్త్వసందేశము మున్నగు వేదాంతగ్రంథములను రచియించె నని యైతిహ్యము కలదు. ఈతనిగ్రంథములు సుమారు నూటయిరువది గలవు. అందు ముఖ్యము లయినవి యాదవాభ్యుదయ, హంససందేశకావ్యములు, సంకల్పసూర్యోదయ మను నాటకము, సుభాషితనీవియను నీతిగ్రంథము, దశావతారస్తోత్రము, పాదుకాసహస్రము, హయగ్రీవస్తోత్రము, దయాశతకము మున్నగుస్తోత్రములు, శిల్పార్థసారము, భూగోళనిర్ణయము, మున్నగు శాస్త్రగ్రంథములు, సేశ్వరమీమాంసా మీమాంసాపాదుక మొదలగు మీమాంసాగ్రంథములు, గీతాతాత్పర్యచంద్రిక, రహస్యరక్ష, శతదూషణి మున్నగు వేదాంతగ్రంథములు. వీనిలో మహాకవి కాళిదాసు రచియించిన మేఘసందేశము ననుసరించి హంససందేశకావ్యమును, కృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయము ననుసరించి సంకల్పసూర్యోదయమును వ్రాయఁబడినవి. జగద్విఖ్యాతయశస్కుఁ డగు అప్పయదీక్షితులు యాదవాభ్యుదయమును బ్రశంసించి వ్యాఖ్యాన మొనర్చియున్నారు.

పాఠకమహాశయులారా !

ఈసంచికతోఁ ఆంగీరసనామ సంవత్సరము ముగిసినది. ఇరువది రెండవ సంపుటము శ్రీముఖతోఁ బ్రారంభించుచున్నది. దయతోఁ దమరు తమ రీయ వలసిన చందాలను వెంటనే పంపఁగోరుచున్నారము. ఇదివఱకుఁ జందాలిచ్చి వేసినవారు శ్రీముఖసంవత్సరమునకై పంపఁగోరెదము. అందఱు గ్రాహకులను శ్రీముఖ ప్రారంభమున కొక్కొక్క సంవత్సరము చందా పంపి శ్రీముఖను సార్థకపఱుపఁ గోరుచున్నారము.

వ. అ.

శ్రీరస్తు.

ఆర్తరక్షామణి.

వడ్డాది సుబ్బారాయుఁడుగారు-రాజమహేంద్రవము.

శా. శ్రీసీతాజలజేక్షణాహృదయరాజీవస్ఫురద్ద్యోమణీ!
కౌసల్యోదరశుక్తిమౌక్తికమణీ! కల్యాణచింతామణీ!
వ్యాసాదిస్తుతిపాత్రపాలకమణీ! వాల్మీకిసత్కృత్యుప
న్యాసాకల్పమణీ! తమస్తరణీ! రామా! యార్తరక్షామణీ. ౧

మ. రవివంశంబున భారతక్షితి నయోధ్యన్ మర్త్యతన్ ద్రేత ను
ద్భవమై, పంక్తిరథుండు తండ్రిగఁ దక్కౌసల్య తల్లింగ గా
రవమారంగఁ బెరింగి, సీత సతిగా రాజై, చిరం బేలి తీ
వవనిన్, భక్తి భజింపనేఁడుఁ బ్రజ; రామా! యార్తరక్షామణీ. ౨

మ. జనసందోహ మహాపుఁ గన్గొన నదక్షంబంచు విశ్వంభరుం
డనువొందం దను భక్తిఁగొల్చి ప్రజ నై కావత్సరంబుం దరిం
పను సంసారము ధారిణిన్ వెలసె భాస్వద్వంశరాజ్యాళివై
యనుచుం బ్రార్థ్యులు; నీవ తత్ప్రభువు; రామా! యార్తరక్షామణీ. ౩

శా. శ్రీనాథుం డని, చిన్మయుం డని, ఋషిశ్రేష్ఠుల్ ప్రశంసించి రే
లా నిన్నొక్కని? సూర్యచంద్రకులజుల్ లాఁతుల్ నృపుల్ లేర? యుం
దేనింగాని తలంచి రే యటు? మహోత్కృష్టక్రియల్ సల్పరే
యానాఁ డాప్రభు? లీవు శ్రీహరివె; రామా! యార్తరక్షామణీ. ౪

మ. బిరుదుంబొందెను దారకం బనుచు నీపే; రద్రిరాట్కన్యకీ
శ్వరుఁ డద్దాని మహాప్రభావ ముపదేశం బిచ్చుఁ గాశీపురిన్
మరణంబప్పఁడు ద్రిప్పఁ దేహి కుడికర్ణం బందుఁ దద్వర్ణముల్
హరుఁ డూఁదుం; బరమాత్మ నీవరయ; రామా! యార్తరక్షామణీ. ౫

మ. తనయుల్ సల్పినతప్పు లెప్పగిది బిన్ దండ్రుల్ దయన్ దిద్దుకొం
డ్రనిశంబున్ క్షమియించి; నీవ గుణి యుం; దా రావణబ్రహ్మకున్
వనజాతాసనుఁ డిడ్డ చెడ్డవరముల్ పాటించి, లోకంబు లో
మ నరుండైతి, వికుంఠధాముఁడవు; రామా! యార్తరక్షామణీ. ౬

మ. వరు లాహారమె కాన వారివలనన్ నాశంబు రాదన్నతిన్
వరవారంబున వారి రావణుఁడు చేర్పండయ్యె; వాదించినన్
నరులే కావున, నల్లె వానరుల; దానన్, దత్సురుల్ వానరుల్,
హరిపీవోట ఘటిల్లెఁ దద్వధకు; రామా! యార్తరక్షామణీ. ౭

మ. భువనక్షోభము రావణాదిదనుజుల్ పూర్వంబు గావించి; ర
ట్లవుటన్ వారల దూషణంబుఁ బొనరిం; త్రైఁగాని, నీయట్టి సా
ధ్వవతుం డౌనవతారమూర్తి భువియం దావిర్భవింపంగలం
బవుటన్, వారలకొప్పు భూషణము; రామా! యార్తరక్షామణీ. ౮

మ. అవతారంబులఁ దర్జనీప్రభృతులౌ హస్తాంగుళంబుల్ బలెన్
హవణిల్లున్ వరుసన్ మనోహరపురామాభిఖ్య మూఁడున్నతిన్;
మివులన్ మూఁడిట మధ్యమంబు వలెనే మించున్ ద్వదీయంబు హా
ర్యవతారంబు, మహోత్తమం బగుచు; రామా! యార్తరక్షామణీ. ౯

మ. కాంతారాంతరవాసులౌ ఋషులు స్వర్గస్థాదు లన్వప్పు ల
శ్రాంతంబున్ బహుధంగులం దమకు దుష్టక్రవ్యాదసంతాన మ
త్యంతంబున్ బొనరించుబాధ లుడుపం బ్రార్థింప, మర్త్యుండవై;
తం తేగాని, నిజానకున్ హరివి; రామా! యార్తరక్షామణీ. ౧౦

మ. సీతన్ సృష్టికి మూలమౌ ప్రకృతిగాఁ, జిత్సత్సుఖాత్మున్ బరం
జ్యోతింగా నినునెంచి, జ్ఞాననిధులౌ యోగుల్, దశాస్యాదిదు
ర్దైతేయోద్ధతులం బొకార్చి, బుధబాధం బాపఁ, బృథ్విన్ నరుం
డై తం, బ్రార్థనెఱింగి నీమహిమ; రామా! యార్తరక్షామణీ. ౧౧

శా. నీవాపుట్టినచైత్రశుద్ధనవమిన్, సీతాంబకల్యాణమున్
గావిం త్రెల్లరు భారతక్షితిఁ, బురగ్రామంబులం బల్లెలన్;
భావింపన్ నిను, మంత్రు బిడ్డలకు నీనామంబుఁ బ్రేమించి; భ
క్త్యావేశావహదైవరత్నమవు; రామా! యార్తరక్షామణీ. ౧౨

మ. శ్రీలోకంబున కొజ్జబంతియగదా సీతాచరిత్రం; బటే
బాలప్రాయమునుండి పూరుషులకుం ద్వత్పూతచారిత్రమున్;
భూలోకంబు తరింపఁ, బుట్టితిరి నీవున్ నీకళత్రంబు; మీ
రా లక్ష్మీకమలేక్షణుల్ నిజము; రామా! యార్తరక్షామణీ. ౧౩

మ. తమకే నన్యులకేని, కష్టములు ప్రాప్తంబౌతఱిన్, గ్రూరకృ
త్యము నేఁ, బాపపుఁగర్మమేని కనిన స్థాలించినప్డున్, మహా
యమబాధం బకుప్రాణిఁగన్నపుడు, నైకాపత్తులన్, నీదునా
మము నా మానవు లుచ్చరించెదరు; రామా! యార్తరత్నామణీ. ౧౪

మ. హృదయస్థం బగు సర్వకల్మషము పై కేగంగ నాద్యక్షరం
బు దెలన్ మున్ దలవాకిటన్, సరగునన్ మూయున్ ద్వితీయంబు లో
నది వెండిం జొరకుండఁ; దారకమునా నాఖ్యం ద్వదీయంబునే
నది యే కారణ మంచు నెంచెదను; రామా! యార్తరత్నామణీ. ౧౫

మ. కలుషప్రాయపుజీవనంబును ద్రుటిం గావించెదున్ స్వచ్ఛమున్
దలఁపంగాఁ గతకంబువోలెను భవన్నామంబు భవ్యంబు; మ
ర్త్యులకున్ మన్గడ నక్కటా సకలమున్ దోడ్తోల్తఁ గల్పించితీ;
వలసుల్ కానరు దాని వాడుకొన; రామా! యార్తరత్నామణీ. ౧౬

శా. మీవంశంబున కాద్యుఁడౌ రవి, పవల్ మింటం గనన్ వచ్చుచున్
గావించుం దనవేయిచేతులను సంతానంబు లోకాళి; కిం
కీవో, గానఁగ రాకయుం, బగలు రేయిన్ ధాత్రిఁ జంద్రాంకితం
బై వెల్గొంచెడు పేరఁ, గూర్తెలమి; రామా! యార్తరత్నామణీ. ౧౭

శా. మాలల్, మాదిగ బోయవాండ్రు మొదలౌ మర్త్యాధమవ్రాతముల్
మైలంబాసి తరింప వేఱుగలదే మార్గంబు? నీనామమే
మేలౌమంత్రము వాండ్ర; కిందు గుఱి వాల్మీకుండె; హేమంబుగా
దాలోహంబును స్పర్శవేధి? రఘురామా! యార్తరత్నామణీ. ౧౮

మ. తలక్రిందైనను మంచివిత్తు, ఫలవంతంబైన నేలన్ మహా
ఫలమీఁజాలు; "మరామరా" యనుచు నవ్వాల్మీకి, నీనామమున్
దలపైఁ బుట్టలు వెట్టునట్టు జపముం దాఁజల్పి, కల్పించెఁ గా
వ్యలలామంబు భవచ్చరిత్రమును; రామా! యార్తరత్నామణీ. ౧౯

మ. అమరించెం గవి వేయికొక్కటిగ గాయత్రీమహామంత్రరా
జము వర్ణంబులు; నాలుగిర్వదిసహస్రంబుల్ ఋషిప్రోక్తముల్
విమలత్వచ్చరితంపు శ్లోకములు; తద్విఖ్యాత సత్కావ్యమా
ద్యము చాటున్ జగతిన్ భవన్మహిమ; రామా! యార్తరత్నామణీ. ౨౦

మ. చెదపుర్వుల్ మెయిఁ బుట్టవెట్టఁ దపమున్ సిద్ధింపఁగావించి, శా
రద నాల్కన్ నిల, నూఁద నారదుఁడు కర్ణంబందు, వాల్మీకి, బ్ర
హ్మాదయున్ సర్వమెఱింగి, నీచరితఁ గావ్యంబల్లి తా మోక్షసం
పదఁ జూఱాడె; మనుష్యమాత్రుఁడవె; రామా! యార్తరక్షామణీ. ౨౧

శా. *నీవత్త్రోల్లవి కర్థమే నవనియేనిం దానముంజేసి యుం
దో, విష్ణుం డనిపించుకో ననినఁ, దద్యోగీంద్రుఁ డాద్యం గృతిన్
గావింపండు భవద్భవంబునకు వెన్కన్; జ్ఞాననేత్రంబునం
భావిం గాంచి రచించె నంచు రది; రామా! యార్తరక్షామణీ. ౨౨

శా. కౌపీనంబును నారగట్టఁ, గసురుల్ గాయల్ దినన్ బండుకోఁ
జాఁపల్ పూరిలి, యుండ నాకు గుడిసెల్; సన్యాసి కొండేల? మో
క్షాపేక్షన్ రచియించెఁ ద్వచ్చరితఁ గావ్యం బాది వాల్మీకి, ని
న్నాపద్మాపతిఁగా నెఱింగి మది; రామా! యార్తరక్షామణీ. ౨౩

మ. కవులందుం గనుపట్టఁ గొందఱౌమెడం గక్షుర్త్రి; వారల్ ప్రశం
సవిశేషంబుగ మర్త్యనర్వాతకు ఖించన్ జేయుచుం; ద్రుందునన్
రవకున్ రాతికి భేదమేమిఁ దెలియన్ రామిన్, మహర్షిద్వకా
వ్యవిభున్ నిన్ నరుఁడందు రొక్కొకరు; రామా! యార్తరక్షామణీ. ౨౪

మ. మునినిన్ శ్రీశుఁగఁ గాంచి, నీదుచరితంబుం బల్కె వాల్మీకి మున్;
గన-సీతం గపి కంధిదాఁటి చులుకం గైఁదాల్చి నీముద్రికన్
మనుజుం డుల్లమునందు నిన్నిడి తరింపంగాంచి సంసార, మొ
య్యన ముక్తింగను నిశ్చయంబుగను; రామా! యార్తరక్షామణీ. ౨౫

---

* నీవత్త్రోల్లవి కర్థమే నవనియేసిన్ దానముం జేసియుం
దో విష్ణుండనిపించుకో ననినఁ, గద్దోశే నినున్, దత్కృతిన్
గావించెం గథ దెల్పనారదుఁడు, ప్రజ్ఞన్ బ్రహ్మయీఁగా, నతం
డావాగ్దేవి వసింప న్నాల్కకొన; రామా! యా ర్తరక్షామణీ.

గీ. *శాలివాహు నట్లు చంపఁ గడంగు నీ, బలము ఫణులచేతఁ బొలిసినంత
వాసుకికిఁ దపంబు సేసి నీ వమృతము, వడయు టెఱిఁగి మున్నుఁ బనిచె నతఁడు.
క. పడుగు లయి విక్రమార్కుని, కడకుం జని వేఁడి యమృతకలశము మీఁచే
పడఁ జేసికొనుఁడు యాచకు, లడిగిన వంచింప కిచ్చు నతఁ డని చెప్పెన్.
క. తప్పక చెప్పితి మేమును, దప్పక నీవును యథోచితము సేయుము నీ
చొప్పు వొగడ వేజిహ్వల, యప్పన్నగవిభున కైన నలవియె భూపా. ౧౩౮
వ. అని నిజరూపంబులు చూపినం గొంత చింతించి విక్రమార్కుం డర్థు లడిగి
నం దనకు మోచినపని గాన నీక తలంగె నను నపకీర్తి వచ్చు దీని మీఁద
నఖిలజగదాధార స్తంభం బగుకుంభీనసేంద్రుండును దన్నింతవానిఁగా దలం
చి వీరలం బంచినచోట వృథపుచ్చుట నాదొడ్డతనంబునకు మిగులం గొఱం
త గావున వైరిమనోరథంబులతోడం గూడ నాయశంబు వర్ధిల్లంగాక యను
చు నిశ్చయించి. ౧౩౯
క. కుండలిబాలకులకు నధి,కుం డగు భుజగేంద్రనాయకుం డటు మెచ్చం
గుండ యమృతంబు నేఁ డీ,కుండఁగఁ దగ దనుచుఁ దప్పకుండఁగ నిచ్చెన్.
ఉ. ఈవెరవొప్ప నర్థులకు నిచ్చి యతం డరుదెంచెఁ గ్రమ్మఱం
గావున నీకు నీగుణము గల్గిన గ్రక్కున దీని నెక్కువా
నావుడుఁ దద్గుణశ్రవణ నందితచిత్తసరోజుఁ డైన భో
జావనివల్లభుండును గృహంబున కేగి మఱి న్నుతింపుచున్. ౧౪౦
శా. సారాచారవిచారచారుచరితత్త్వానిర్జరవ్రాతచే
తోరాజీవనిరంతరోల్లసిత విద్యోతప్రభాధామునిం
బారావారపయోవిహారభువనప్రారంభనిద్రాఖ్యమా
యారామాహతకైటభాది ఘనదైత్యస్తోము దామోదరున్. ౧౪౧
శా. శర్వాణీహృదయాంబుజాహిమరుచి న్సర్వంసహాభృద్ధను
ర్మౌర్వీభూతమహాభుజంగమపతిన్ మందాకినీజూటునిన్
సర్వజ్ఞు న్సకలేశ్వరు న్భువనరక్షాదక్షిణప్రాభవున్
గీర్వాణవ్రజసంతతాభిలషితక్షేమంకరు న్శంకరున్. ౧౪౨
మాలిని. విధురజనశరణ్యా వేదశాస్త్రాద్యగణ్యా
బుధహిత నరవేషా భూమణీభూతశేషా

---

* శాలివాహుంమీఁరుచాలంబుసేయునీ-బలము.

మధుకరనిభ తేజా మహాక్తికాళీసమాజా
మధురిపుహరిరూపా మర్కకర్మస్వరూపా. ౧౪౩

గద్యము. ఇది రాయగజగంధవారణ వైరిమండలిక భేకఫణీంద్ర వీరఘోట్టవిభాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రావిళాంధ్ర మహారాష్ట్ర భూపాలరాజ నూపురసుందరచరణారవింద నసదప్రోలి పురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వర రాజ్యసముద్ధరణ కొలవి వెన్నయామాత్యపౌత్ర హారితస గోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతంబైన సింహాసనద్వాత్రింశిక యనుకావ్యంబునందు విక్రమార్క సాహస పరోపకార స్వప్నశాంతి వైభవ దానశూరత్వ ప్రశంసనం బన్నది నవమాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

దశమాశ్వాసము.

—॥ ఇరువదియైదవబొమ్మకథ. ॥—

క. శ్రీదయితావదనచ్ఛా, యాదర్శీభూతకౌస్తుభారుణతేజో
మేదురవక్షఃస్థలుఁ డా, మోదరుఁ గాకోదరేంద్రయోజితతల్పుఁ. ౧

క. నెమ్మనమునఁ దలఁపుచు మో, హమ్మున సింహాసనమున కరుదెంచినఁ జో
ద్యమ్ముగ నిరువదియేనవ, బొమ్మ వలికె *నడ్డపెట్టి భోజనృపాలుఁ. ౨

క. ఏమని చెప్పెదు నుజ్జయి, నీమనుజాధిపునిభంగి నియతంబుగ నో
భూమీశ్వర దివ్యంబగు, సామర్థ్యము లేక యెక్కఁ జన దెవ్వరికిఁ. ౩

మ. అది యెట్లన్న నెఱుంగఁ ॥జెప్పెద నరివ్యాపాదనాపాదనో
న్మదబాహాయుగళుం డనంతధనదానప్రీణితక్ష్మాతల
త్రిదశస్తోమ నిరంతరస్తుతిలసత్కీర్తిప్రియుం డంగనా
మదనాకారుఁ డవంతినాయకుఁడు సామ్రాజ్యంబుతో నొప్పుచుఁ. ౪

శా. ప్రాతఃకాలమునందుఁ గొల్వున నయప్రఖ్యాతులౌ రాజులు
న్నీతిన్యస్తమనస్కులౌ సచివులు న్విద్వాంసులుం గొల్వఁగా
జ్యోతిర్మధ్యమున న్వెలింగెడు హిమాంశుంబోలి సొంపొందుచో
జ్యోతిశ్శాస్త్రవిదుం డొకండు ధరణీశుం గాంచి దీవించుచుఁ. ౫

క. సర్వశుభంబులు నీకడ, నిర్వాహము గలిగి యుండు నీకేమని యా
శీర్వాదం బొనఁగుదు †నా, యుర్వృద్ధి దలంప నవియ యునికికిఁ గోరుఁ.

గీ. ధరణిమీఁద నధికదానధర్మక్రియా, పరున కాయువది యపార మగుట
తెల్లమనుచుఁ బలికి తిథివారనక్షత్ర, యోగకరణములను నొప్పఁ జెప్పె.‡

సీ. ఐదింటఁ దానొప్పఁ డట నెన్మిదింటఁ దొమ్మిదియింటఁ బండ్రెంట మేలు శుక్రుఁ
డిందుఁ డాఱింటను నేడింట మూఁటను బదిటఁ జేకొన్న శుభప్రదుండు
శనిరాహుకేతుభూతనయసూర్యులు మూఁటనాఱింట మేలర్చుఁ డట్ల పదిట
రెంట నైదింట నేడింటఁ దొమ్మిదిటను గురుం డున్న నెల్లకోర్కులు ఫలించు

---

* నడ్డపెట్టి—॥ చెప్పెదనను వ్యాపారశాస్త్రోక్తదరోస్తద, † నాయుర్వర్ధన మనియెడు తనకు నునికిం గోరుఁ- నాయుర్వృద్ధి దలంప నలవి యున్నది మీకుఁ. ‡ నయుక్తిఁ జెప్పె.

బుధుఁడు జేసిగానిపొందుల నిష్టుఁడా, వీనికెల్ల దుష్ట వేధ లేమి
ఫలములొప్పుజననభవనంబు మొదలుగాఁ, బదునొకంట నున్నఁబరమసుఖము.

సీ. అందు*రవితనుజాది మహాగ్రహంబు, లిప్పు డాతింటనునికి నీయిష్ట మొనరు
గురుఁడుబుధుఁడును బైపయిఁకొనుట మేలు, శుక్రచంద్రులుమూఁటనిల్చుట శుభంబు

వ. అనుచు శుభస్థానంబులు సతని గ్రహంబులును జెప్పి. ౧౦

క. "ధర్మే తిష్ఠతు తే బుద్ధి ర్మనుజాధీశ" యనుచు దీవించినఁ ద
న్మర్మం బెఱింగి నృపుఁడా, ధర్మముచొప్పెట్టి దనిన దైవజ్ఞుండుర్. ౧౧

క. నీవది యెఱుఁగవె ధర్మము, త్రోవం జనువాఁడు భక్తిలోఁ దనశక్తిన్
దేవబ్రాహ్మణపూజలు, గావింపఁగవలయు విగతకల్మషుఁ డగుచున్. ౧౨

క. గురువును దేవరగా న, త్పురుషుని గురువుగ నిజాశ్రితునిఁ బ్రాణముగాఁ
బరవనితఁ గన్నతల్లిగఁ, బరధనము విషంబుగాఁగ భావింపఁదగున్.   ౧౩

గీ. అన్నదానము దుర్భిక్ష మైనయప్పు, డంబుదానంబు నిర్జలం బైనచోట
నభయదానంబుశరణార్థి యైనవేళఁ, జేయుటుచితంబుఘనదయాశీలమలర.

క. కృత్యాకృత్యవిచారము, నిత్యోచితదాన మాత్మనియమము బుధసాం
గత్యము పరోపకారము, సత్యము వినయంబు నయము జరపఁగవలయున్.

ఉ. ఈకొలఁదిం దదంగము లనేకవిధంబుల నుండు నన్నియు
న్నీకడ నొప్పుచున్న వవనీవర నావుడు విద్యలందుఁ బ్ర
త్యేకసమర్థుఁడైన నృపుఁ డిప్పటియేఁటి ఫలంబుఁ జెప్పుమా
నాకని యానతిచ్చిన మనంబున నాద్విజుఁ డుత్సహించుచున్. ౧౬

మ. మహిమాఖండలుఁ డంచు భూజనులు సంభావింప నీ వింపుతో
మహిఁ బాలించుచుఁ బుణ్యకృత్యముల ధర్మద్రవ్యమార్జింపఁగా
గ్రహదోషంబులు పుట్ట వట్లయిన నోరాజేంద్ర యీయేఁట దు
స్సహపాపగ్రహసంభవం బగునతిక్షామంబు వర్తిల్లెడిన్. ౧౭

ఉ. అక్రమ మాచరించి వినుమర్కతనూజుఁడు తొల్లి యున్న యా
†శుక్రుని రాశిఁ దా విడుచుచు న్శకటాకృతి నున్నరోహిణీ
చక్రము దూఱి మంగళుని సద్మము చేరఁ గడంగి యేఁటిలో
వక్రగతిం జరింపఁగ నవర్షణమై చనుఁ గొన్నివర్షముల్. ౧౮

క. పఱిపఱి నిల పఱియలుగా, ‡నెఱిసిన వనపంక్తులెండ నిరుపమమగునా
వఱపునఁ బండ్రెండేడులు, కఱవిఁక నతిదుస్తరంబు గాఁగల దధిపా. ౧౯

* అందురవితనుజచంద్రముఖ్యగ్రహమ్ము- † శుక్రునిదాసి- ‡ నెరిసిన వనపంక్తు లెండ నెడ
త్రెవ్వని- (నెడలప్పని)

చ. అనవుడు దీనికడ్డపడునట్టి యుపాయము గల్గెనేని నా
యను వెఱఁగింపు మన్న వసుధామరతృప్తియె కారణంబుగా
నొనరిన దేవతార్చనల హోమములన్ గ్రహపూజ*మున్నుగా
జనవర †శక్తికిం దగినశాంతియొనర్పుము వర్షణంబగున్. ౨౦

క. ఇనుమున నాశనిరూపం, బొనరించి వినీలవస్త్రయుక్తంబుగ న
ర్చనము రచియించి ఖది రేం,ధనమున హోమంబుసేయఁ దత్ప్రీతియగున్.

చ. అనినఁ ద్రివిక్రముండు మొదలైన పురోహితులన్ గ్రహాదిపూ
జనములు సేయఁ బంచి మృదుశాలిమయాన్నముఁ బాయసంబులున్
మునుముగఁ బిండివంటలు సమూహముగా నొనగూర్చి యిష్టభో
జనముల ‡భూసురు ల్దనియ శాంతి దలంబుగఁ జేసి శక్తితోన్. ౨౨

క. దేశాధీశ్వరుఁ డర్థుల, కాశాపరిపూర్తి సేయ నారాధిత యా
నాశాపురమున దేవిని, వేశాంగణసీమ హోమవిధి గావించెన్. ౨౩

ఉ. ఈగతిఁ బెక్కుహోమములు ∥నీగులుఁ బూజలుఁ జేసిచేసి వ
ర్షాగమ మేమియుం గనక వ్యక్కట యాగము మీఱు నాశుభో
ద్యోగము వ్యర్థమయ్యె శివయోగినియుం గరుణింపఁ దంచుఁ జిం
తాగతుఁ డైనవేళ §గగనస్థలి నయ్యశరీరి యిట్లనున్. ౨౪

ఉ. భూపకులేంద్ర యింత దలపోయఁగ నేటికి యోగమాత యా
[1]శాపురి సంతసిల్లి యతిసత్త్వము నీకొసఁగం బ్రభావసం
దీపితదివ్యశస్త్రవిహతిన్ దిననాథతనూజవక్రమా
ర్గావఘనోపరోధ మభయంబునఁ జేయును వృష్టి గల్గెడున్. ౨౫

ఉ. వంటలు పెక్కుగల్గు నని పల్కిన నానృపుఁ డాత్మలోన ము
క్కంటి రఘూద్వహు న్విజయుఁ డైకొని మ్రొక్కుచు దివ్యబాణము
ల్వింట నమర్చి పంక్తిరథులీలఁ గడంగి ప్రతాపశక్తి మి
న్నంటి గ్రహంబు లెల్ల విరియంగ శనైశ్చరు నడ్డగట్టినన్. ౨౬

ఉ. అశని నిల్చి నీబలమహత్త్వము మెచ్చితిఁ దొల్లి నీవు గా
రీశునిచేఁ దపంబున నభీష్టము లందితి, నేఁడు శక్తి నా

---

*మాన్నెనర్చను- †శక్తికిం దగిన శాంతి యొనర్పను వర్షణంబగున్. యొనర్పుమతర్షణంబులన్.
‡ భూజనుల్దనియ- ∥ నింపుగఁబూజలు- నీగులుశాంతిఁజేసి- §గగనాంతమునందశరీరి-
1 శాపురిశక్తిసంతసిలి సత్వము-

*కాళము గట్టి నాదగు ప్రకాశము ద్రుంచితి నేఁటినుండి నీ
దేశములోఁ బలంగ లవ్వు దీఱఁ బ్రజ లున్నతియుంపఁ జేసెదన్. ౨౭

శా. హర్షం బయ్యె భవత్కృతంబున నృపాలాగ్రేసరా కోరిన
న్వర్షంబు ల్గురియింతు నెప్పుడయిన న్వర్ధిల్లు పొమ్మన్న ను
త్కర్షంబాటిన శౌర్యమొప్పఁగ సుభిక్షం బుర్విఁ దోఁపంగ దు
ర్ధర్షుండై చను†దెంచి భక్తిఁ గొలిచెన్ ధాత్రీశుఁ డాశాపురిన్. ౨౮

వ. అది గావున. ౨౯

క. ఈసామర్థ్యము ‡నీకడ, పేసంబును లేదు మగిడి వెసఁ జను మనినన్
వేసరినభంగి భోజుం, డాసింహాసనము డిగి గృహంబున కరిగెన్. ౩౦

వ. తదనంతరంబ కతిపయదినంబు లరిగిన షడ్వింశతితమద్వారంబునఁ బోవుచు.

—। ఇరువదియాఱవబొమ్మకథ ।—

క. తెల్లనికొండయు గుజ్జను, దెల్లనిపూఁతయును మేను దెల్లనిపాముం
దెల్లని చుక్కలతేఁడును, దెల్లనిచదలేఱు గలుగు తెల్లనివేల్పున్. ౩౧

శా. చేతఃపద్మమునం దలంచి §విహితాశీర్వాదభూమీసుర
వ్రాతంబుల్ హితవర్గముం =గొలువ సౌవర్ణోజ్జ్వలద్భూషణా
న్వీతుండై సుదినంబునం గడఁగి దేవేంద్రాసనాసక్తితో
నేతేరం గని బొమ్మ వల్కె వసుధాధీశు న్నివారించుచున్. ౩౩

క. కార్యంబుగానిచేఁతలు, మర్యాదలుగా వదంతిమనుజేంద్రు క్రియన్
ధైర్యమును సత్యమును నౌ, దార్యంబును లేక యెక్కఁ దగ దన్యులకున్. ౩౪

ఉ. ఆతనిధర్మవర్తనకథామృతపానముఁ గోరుదేని పృ
థ్వీతలనాథ నిల్చి విను ధీరుఁ డుదారుఁడు శూరుఁ డాతఁ డ
త్యాతతకీర్తికాముఁడు ¶సదామితదానవినోది సాహస
ఖ్యాతచరిత్రుఁ డార్తహితకారణశీలుఁడు నేల యేలఁగన్. ౩౫

మ. గజవాజిప్రముఖంబులౌ బలములన్ గర్వంబు రెట్టింప న
క్కజమౌ రాజ్యము సేయురాజులు మదిం గంపించి సేవింపఁగాఁ

---

*కాళమువుట్టి నాకడఁ బ్రకాశభజించితి. †చనుదెంచె వేగ నెలమిన్ ధాత్రీశుఁ డుజ్జైనికిన్.
‡నీకడపేసంబునులేదు. §విహితాశీర్వాదమహా భూసుర. =గొలువ నాస్వర్ణోజ్జ్వలద్భూషణా
¶సుధాకరదానవినోది. సుదారసదానవినోది.

ప్రజలెల్లఁ ధనధాన్యపుత్రవనితాభాగ్యంబులం బొందియు
న్నిజధర్మంబులు దప్పకుండిరి [1]మహానిర్వాహులై యాదటన్. ౩౬

శా. ఆకాలంబున విక్రమార్కుఁడు విధేయం బైన దేశాంతరా
లోకాసక్తి మహిం జరింపఁ జని వాలుం జోగివేషంబు ని
త్యాకల్పంబుగ నంతటం దిరిగి ప్రత్యావృత్తుఁడై వచ్చుచో
నాకర్ణించె నతండు కాఱడవిలో [2]హంభాయనున్ ధేనువున్. ౩౭

చ. అట విని యిట్టి కాఱడవి నద్భుతమైనది ధేనుఘోష ము
త్కటమదపుండరీకహరిగండకసంకుల మైనచోటి క
క్కట పసు లెట్లు వచ్చె విధికల్పన చూచెద నంచు నేగి ముం
దట గిరిప్రాంతఁ గొంతయెడ దవ్వుల రేగడ వెంచలో వలన్. ౩౮

గీ. నాల్గుకాళ్ళు రొంపి నాటిన నుంకించి, వెడలి రాఁగడంగి వెడలలేక
దీనవదన యైనధేనువుఁ బొడఁగని, యతిదయాళుఁ డయ్యె నవనివిభుఁడు. ౩౯

చ. అనువగువేళ డగ్గఱిన యాయతిథిం, జెఱనున్న భూమిదే
వునిఁ, గడురొంపిఁ బడ్డ పశువున్, వ్యసనాతురుఁడైన యేలికం,
దన పగవారు గొన్న బిరుదంబున దుఃఖితుఁడైన మిత్రునిన్,
ఘనబలుఁ డయ్యుఁ గైకొననికష్టునిఁ జూడఁగనోడుఁ గాలుఁడున్. ౪౦

గీ. అనుచు వెంచ సొచ్చి తనకాళ్లు గట్టిగాఁ, బెట్టి తోఁకమట్ట పట్టి యెత్తఁ
జట్టుభంగి రొంపి పట్టును వీడక, మొదవు కొంతయైనఁ గదలకుండె. ౪౧

క. *ఆయవసరమున ఘన మగు, నాయావు నెత్తలేక యలసగతుండై
నాయకుని జగము గని నగు,నో యని వెలుఁగుడిగె నన నినుండటఁ గ్రుంకెన్.

గీ. మొట్టు గట్టుఁ జెట్టు మిట్టును బల్లము, బయలు ననుచు నేరుపఱుపరాక
మిన్ను వచ్చి నేలమీఁద వ్రాలిన యట్లు, దెసలఁ జీకువాలు దీటుకొనియె.

క. పగలు బయలనుండక కొం,డగుహాలలోఁ జొచ్చుకొని యడంగి దినాంతం
బగుదడవె వెడలె గూబలు, నిగుడం †జీఁకట్లు పోలె నీలాకృతులై. ౪౪

సీ. అప్పుడు చీఁకట్ల కుప్పలచొప్పున ఘుమఘుమధ్వనుల మేఘములు వొడమె
నందుల మెఱపు లయ్యంజనాచలభూమి దావాగ్నిశిఖలచందమున మెఱసె
బెల్లుగాఁ బెటులుపెటిల్లున మ్రోయుచుఁ బిడుగులు తొడితొడిఁబడియెఁగడల

---

[1]మహానిర్వాణులై యూర్వరిక [2]సంభారవంబారగన్. *ఆయవసరమున నాఘనుఁ, డా
యావును—ఘనుఁడై యాయావును, †జీఁకట్లయట్లు.

రువ్వున వడినెడ త్రెవ్వనిగాలితో గపుకులంతలు చిన్నలవనిఁ దొరఁగెఁ
బిడప నెత్తుగ బోరునఁ బెద్దవాన, కడపలను గ్రుమ్మరించిన వడువు దోఁపఁ
గురియుచుండంగ వఱదలు గ్రుంకె మిట్ట, ల్లొక్కకొలఁదిగఁ బాత్ర నీళ్లక్కజముగ.

శా. ధారాపాతజలాతిశీతఘనవాతక్లిష్టమౌ వృష్టిలో
నారాజన్యుఁడు *గోవుడించి చన నన్యాయం బటంచు న్మహా
ధీరుండై తనబొంత గప్పె నిజశ్రీదత్తసాహాయ్యుఁడై
యారే యెల్లను దానె మాటగుచు ధర్మాసక్తితో నిల్చెఁగా. ౪౬

గీ. మిత్రుఁ డరిగిన యెడ శత్రువునై యిట్లు, గాసి పెట్టిన మదిఁ గలఁగఁ డితఁడు
ధర్మశీలు నెదురఁ దామసగుణములు, నిలువ వనుచు రజని తలఁగిపోయె. ౪౭

శా. ప్రత్యూషం బగునంత వాన వెలిచెం బ్రవ్యక్తమై దిక్కులం
దత్యాభాసము గల్గె జక్కవకవల్ హర్షించెఁ జీఁకట్లు దే
శత్యాగంబుగఁ బాసెఁ దమ్ములు వికాసం బొందెఁ బూర్వాద్రి నా
దిత్యుం డుద్గతుఁ డయ్యెఁ గుంకుమగతిం దేజంబు రాజిల్లెఁగా. ౪౮

క. పక్షులు వలుకుచుఁ దమతమ, పక్షము లగువానిఁ గూడి బాలార్కరుచిం
బక్షంబులు కెంపడరఁగఁ, బక్షీంద్రుని పిల్ల లనఁగఁ బాఱం దొడఁగెన్. ౪౯

ఉ. అప్పుడు విక్రమార్కుఁడు ప్రయాసము పుట్టఁగఁ దోఁకపట్టి తా
నెప్పటి యట్ల పూనికొని యెత్తఁగ ధేనువు లేవకున్న నే
చొప్పు నెఱుంగలేక యిది చూడఁగ సన్నము చాల వ్రేఁగు నా
కప్పరమేశుఁ డిచ్చిన మహాబల †మెక్కడ స్రుక్కె నక్కటా. ౫౦

ఉ. కొమ్ములు పట్టి యెత్తెఁ బధిరుం డొకఁ డైనను గల్గఁ డిట్టి ఘో
రమ్మగు కానలోపల నరప్రసరం బది యెట్లు గల్గు నా
యిమ్ముల యత్న మేల ఫలియించుఁ బురాకృతవృత్తి నైన భా
గ్యమ్మునఁ గాక యంచు మదిఁ గందుచు ముందఱఁ బాఱఁ జూచినన్. ౫౧

సీ. ‡గజములం దేసి మృగంబులఁ జెండాడుగోరు లంకుశముల కొలఁదిమీఱఁ
జాఱలు తనచేతఁ జచ్చినజీవుల లెక్కబొట్టులక్రియ నక్కజముగఁ
నొక్కపెట్టునఁ బ్రజ నుర్విఁ గూలఁగఁ జేయు కాలదండాకృతి వాల మెసఁగ
మదిఁ గ్రోధవహ్నికి మొదలైన నిప్పులపెంపునఁ గన్నుల ¶కెంపు గదుర

*తజ్జీడించి, ఛేవడించి. †మిక్కుడ. ‡గజములయంతమృగ. ¶కెంపుదేర.

ప్రణుతవీరరసము పట్టినకడవనాఁ, దనరు రౌద్రరసము దాన యగుచు
నవని [1]మ్రింగుమాడ్కి నావులించెనుమహో, వ్యాఘ్రమొకటి కానవచ్చె నెదుట.
క. కని దీని నెత్తఁ దోడ్పను, మనుజుని దలఁపంగఁ బసులమారిమె వచ్చె
న్నను గండమాలమీఁదను, మొనకురుపుం బుట్టె నన్నమోసం బౌరా.
చ. ఇది కడు దుస్తరం బనుచు నెంతయు నాతురుఁ డైన నంతలోఁ
జెదరక బంటుమీఁదఁ బరజించుచు డగ్గఱి శూరు కైవడిం
బదములచప్పు డేర్పడని బాగునఁ బొంచి చలించి వాలముం
వదనము చేయి నెత్తుకొని వ్యాఘ్రము పైఁబడియెం గడిందిగన్. ౫౪
క. పడు నెడ నడ్డమువొచ్చిన, పుడమిఱిభుం గదిమి యెడమభుజ మడిచెఁ దనుం
బొడగని యొఁబొంకుచు బెట్టిఁగియు, జడియుఁ దనుచుఁ బోఁగడి చేతఁ జఱచిన మ్రాడ్కిన్.
గీ. పెడమరించి యతనిఁ దొడరక యాపులి, మిత్తిభంగిఁ గుత్తిమీఁది కుఱికి
మును దిలీపుఁ డిష్టమునఁ గాచునందిని, నెగసిపట్టి నామృగేంద్రకరణి. ౫౬
క. ఉఱికిన నాపులితల దెగ, నఱికినఁ బులి మాయ మైన నభమున సుర ల
త్తఱి మెచ్చి పుష్పవర్షము, లఱమఁగఁ [2]గురియించి రధయ దాయకుమీఁదన్.
చ అవనివరుండు నెమ్మనమునం దతివిస్మయ మంద నొక్కలా
ఘవమున లేచి పల్వలము గ్రక్కున వెల్వడి కుత్తి లోచనో
త్సవమగు దివ్యభావమున సన్నిధి గైకొని యేను గామధే
నువ నిను మెచ్చితి న్వరికి నాల్గొనుమిష్టము వేఁడు నావుడున్. ౫౮
క. తద్భాషణమున మదిఁ గడు, నద్భుతముఁ బ్రియంబు నిగుడ నాతఁడు సురభిం
సద్భోగభాగ్యనిధి యని, సద్భావముతోడ మిగుల సన్నుతుఁ డగుచున్.
క. అమృతాహారులు నసురులు, నమృతంబునకై మహాప్రయాసముతో న
య్యమృతాంభోనిధి దరువఁగ, నమృతము నీయందె కలుగ నటఁ బుట్టితివే.
క. పుట్టినయ ల్లంబుధి తోఁ, బుట్టువు లమ్మ తేంను [3]కల్పభూజము లవియ
ప్పట్టున నారక మనఁగా, నిట్టి విరోధంబు నీకు నేలా కలిగెన్. ౬౧
గీ. తల్లి యింతకును గతం బేమి తెలియఁగా, నానతీయవలయు ననుచు మ్రొక్కి
నిలిచి యున్న సురభి నృపవర్యుఁ దనపుత్రు, రీతి మిగుల నాదరించి పలికె.
సీ. పురుహూతుఁ డొకనాఁడు గురువాదిగాఁగల విబుధసంఘంబు సేవింపుచుండ
నూర్వశియు నురంభయును మంజుఘోషయు నాతిలోత్తమయును నాఘృతాచి

[1] నవని లీటుపెట్టి యావులించెను. [2] గురియంజేసి రక్షయ దాయకునిపై జేడ్చన్. [3] కల్ప భూజాదులచే, పట్టునుకలోకమనఁగా.

ప్రియదర్శనయు సుకేశియును మేనకయు నానెనముంద్రు దివ్యనాయికలుగొలువ
గరుడగంధర్వకిన్నరపన్నగేంద్రులు తమనియమంబులు తగభజింప
వసువులును రుద్రు లుభయపార్శ్వముల నుండ
సిద్ధు లెనిమిది తనపొంతఁ జేరి నిలువఁ
దుంబురుఁడు నారదుఁడును బ్రస్తుతులు సేయ
నధికసంపదఁ గొలువున్నయవసరమున. ౬౩

శా. పర్యాయప్రకృతప్రసంగముల సంభాషించుచో దేవతా
చార్యుం డోసకలజ్ఞ నారదమునీశా నేఁటికాలంబునం
గార్యాకార్యవిచారముం గృపణరక్షాదక్షకత్వంబు నౌ
దార్యంబుల్ ఘనధైర్యముం గలిగి యేధాత్రీశుఁ డొప్పుల్ భువిన్. ౬౪

మ. అనిన న్నారదుఁ డోసుపర్వకులవంద్యా యిప్పు డుర్వీస్థలి
న్మనుజాధీశులు లెక్కమీఱఁ గల రేక్ష్మాపాలురుల్ దీనపా
లనధైర్యంబున లావున న్వితరణోత్సాహంబున న్విక్రమా
ర్కునిసాదృశ్యము నొందలే రతనిఁ జేర్కొన్న న్శుభోదర్కముల్. ౬౫

చ. అని పలుకంగఁ దానిని మహాసనసంస్థితుఁ డైన పాకశా
సనుఁ డతివిస్మయంబుఁ గడుసంతసముం బొడమంగ సమ్ముఖం
బున నిలుచున్న నన్నుఁ గని పూని ధరిత్రికిఁ బొమ్ము విక్రమా
ర్కునిసుగుణమ్ము లేర్పడుచు హాపము గైకొనుమంచుఁ బంచినన్. ౬౬

ఉ. నే నిట వచ్చి యిచ్చటికి నీవును రాఁగల వంచు దుర్బలం
బైన గవాక్షతిన్నిలుచునంతట వచ్చితి వింద్రుమాయ న
వ్వానయు గాలియుం గలిగె వ్యాఘ్రము పైఁబడుటయ్యె నన్నియు
*న్మానవనాథ యిన్నిటికి మానుగ నోర్చితి గాన మెచ్చితిన్. ౬౭

ఉ. నావుడు సమ్మదం బతిఘనంబుగఁ బొంగి యవంతినాథుఁ డో
దేవి భవద్విలోకనము దివ్యపదస్థితికారణంబు నా
దైవము గల్గెఁ జాలు వివిధంబగుసంపద నీసుభానుకం
పావిభవంబునం గలదు భవ్యుఁడ నైతి నటంచు మ్రొక్కినన్. ౬౮

శా. క్షోణీనాయక నేఁటి మెచ్చునకు నీ సామ్మెతఁ గైకొమ్ము గీ
ర్వాణాధీశుఁడుఁ బొందలేని శుభము ల్వాపించు నీకంచు న

* స్థానవనాథపైఁదియభిమానము దాల్చితిగాన.

క్షీణోల్లాసముతోడ వచ్చు సురభిం జేపట్టి దీనాతుర
త్రాణాసక్తుఁ డతండు క్రమ్మఱి మహోత్సాహంబుతో వచ్చుచున్. ౧౯

ఉ. అంపెలు గట్టి చేత నొకయష్టి ధరించుచు నెత్తిపెండ్రుక
ల్పింపల వ్రేలఁగా ముదిమి జీవనరంబులు తక్కి సుక్కి యా
కంపిత మైనవక్ష మనుకంపకు హేతువుగాఁగఁ బ్రార్థనా
లంపటుఁ డయ్యు మేనికి బలం బొడఁగూడమిఁ గుందువిప్రునిన్. ౨౦

చ. కనుఁగొని యేల కుందెదవు కారణ మే మిది చెప్పు మన్న నో
యనఘ మహాదరిద్రుఁడ ననల్పకుటుంబికుఁడ న్విపన్నజీ
వనుఁడను జావఁగోరి యిట వచ్చితి దే మని చెప్ప నావుఁడు
న్మనమున నిట్టితెం పుకుగుమా యని రాజు కృపార్ద్రచిత్తుఁడై. ౨౧

క. నేవేఁడినకోరుకు లివి, గా వనఁగా రాదు గానఁ గారుణ్యముతో
నీవిప్రుని రక్షింపను, దేవీ పొమ్మనుచుఁ గామధేనువు నిచ్చెన్. ౨౨

ఉ. ఇచ్చి వక్షఃస్థలంబున సురేశ్వరుఁ డాదిగ దేవసంఘము
ల్మెచ్చఁగఁ దొంటిమార్గమున మిక్కిలి వేడుకతో నవంతికి
న్వచ్చె నృపాలుఁ డిట్టి గుణవైభవ మింకిటఁ గల్గనేని నీ
విచ్చట వచ్చు టొప్పు మనుజేశ్వర యుక్తము నీ వెఱుంగవే. ౨౩

క. నావుడు విని యుజ్జయినీ, భూవల్లభుసద్గుణములు పొగడుచు హితులన్
సేవకుల వీడుకొని భో,జావనివల్లభుఁడు నిజగృహంబున కరిగెన్. ౨౪

వ. మఱియును గతిపయదినంబులు జరిగిన. ౨౫

— ఇరువదియేడవబొమ్మకథ —

క. అక్రూరవరదు రణరం,గక్రీడాశమితవిమతుఁ గమలారమణుం
జక్రీశ్వరపర్యంకుని, జక్రాయుధభరణు దుగ్ధసాగరశాయిన్. ౨౬

మ. అతితాత్పర్యమునం దలంచుచు నిలింపాధీశభద్రాసన
స్థితికై సంపద పెంపుమీఱఁగఁ గృతాశీర్వాదభూనిర్జరా
న్వితుఁడై భోజవిభుండు డగ్గఱునెడ న్వీక్షించుచు న్సప్తవిం
శతమద్వారము నొద్ద బొమ్మ సుజనాశ్చర్యంబుగా నిట్లనున్. ౨౭

ఉ. పూతచరిత్ర సాహసవిభూషణుఁ బోలఁ జరించుచోట దుః
ఖాతురుఁ డైనవాఁడు తనకబ్బినయోగికిఁ బాత్రుఁ డంచు నే
జాతివిభేదము న్గుణవిచారము సేయక యిచ్చునట్టి యౌ
దార్యగుణంబు లేక వసుధావర నీ కిది యెక్కశక్యమే. ౨౮

శా. పాత్రాపాత్రవివేక మంచు ధనలోభం బెక్కడం జేయు నీ
ధాత్రి న్నీతులు గల్గఁగాక ఘనచింతాఖిన్నుఁ డౌ వాఁడె స
త్పాత్రుం డంచు నెఱుఁగు టొప్పు ననుచుం దత్త్వాలదానంబుల
న్మిత్రత్వంబు వహించు సర్వజనులు న్మెచ్చంగ వాఁ డెల్లెడన్. ౭౯

మ. వివరింతు న్వినుఁ తద్గుణంబు లఖిలోర్వీనాథసంసేవ్యుఁ డ
య్యవనీపాలకుఁ డొక్కరుండ పరదేశాలోకనాసక్తి యు
క్తవమై సొంపు నటింపఁ గ్రుమ్మరుచుఁ బ్రాసాదోజ్జ్వలం బైన చం
ద్రవతీపుర్గము గాంచెఁ *గాంచి కెనయై రాజిల్లుచు న్నుండఁగన్. ౮౦

ఉ. ఆపుర మద్రిమీఁద వివిధావరణంబు ననేకలోకసం
దీపితమధ్యమం బనుగతిప్రకటీకృతసోమసూర్యవీ
థీపరిణాహరమ్యము నతిస్థిరభూధృకుపాశ్రయంబునై
శ్రీపతియాజ్ఞనుండు నది రెండవయుబ్జభవాండమోయనన్. ౮౧

ఉ. ఆనగరంబు సొచ్చి నవహర్మ్యనిరంతరరమ్యవాటికం
బై నవణిక్పథంబున ననంతసువస్తుసమూహదర్శనే
చ్ఛానిరతిం జరించి మణిసంఘటితంబగు నొక్కదేవతా
స్థానముఁ జేరి భిక్షుకువిధంబున నచ్చట విశ్రమింపఁగన్. ౮౨

సీ. చెంగావి పలిపెంబుఁ జెలువార ధరియించి దలముగా మేన గంధంబుఁ బూసి
తిలకంబు కస్తూరిఁ దీర్చి జాదులఁ గలిగొట్టులఁ బొడవుగాఁ గొప్పువెట్టి
కందుదుప్పటిగప్పి యందియ డాకాలఁ గీలించి పువ్వులకోల వట్టి
నిద్దమౌ కుచ్చుల †యుద్దాలు కిఱ్ఱని మ్రోయఁగా నుల్లాసమునఁ జెలంగి
వలువు రేవ్రరుసంగడీలెలమి తోడఁ, బోఁకలాకులు ‡నోడిలోనఁ బోసికొనుచు
జాణతనమునఁ నట్టహాసములు నోలయఁ, బెచ్చు రేగుచుఁ గోలువఁగా వచ్చె నొకఁడు.

క. వచ్చి గుడిసొచ్చి యుండఁఱు, దిచ్చులు తనతిండికొఱకు [1]దీపులు వెట్టన్
మెచ్చుచు వేడుకయాటల, నచ్చోటం బ్రొద్దుపుచ్చి యల్లన మగిడెన్. ౮౩

క. మఱునాఁడు పెదవు లెండఁగి, నెటిచెడి వదనంబు వాడ [2]నిస్సత్త్వముతో
గుఱుగోఁచి గట్టుకొని క్రిమ్మఱ వచ్చెన్వాఁడు దుఃఖమలినాకృతి యై. ౮౪

* గాంచికి సవతియై వెలుఁగొందఁగన్—గాంచికి సమానమై వెలుఁగ. † ఉద్దాలు= చెప్పులు. ఉద్దాలు మ్రోయఁగా నుల్లాసమున త్రొక్కి రొయ్య జేరి. ‡ నోటిలో బోసికొనుచు.
[1] దీపులు వుట్టన్. [2] నీచత్వముతో.

గీ. వచ్చి వెచ్చనూర్చి యచ్చోటఁ గూర్చున్న, వానిఁ జూచి మనుజవల్లభుండు
నీవు నిన్న రమ్య మా వేషమున వచ్చి, నేఁ డి ట్లేల వచ్చినాఁడ వనిన. ౮౭

సీ. చెప్పిన దీన నే సిద్ధియా న ట్లయ్యె నడిగిన నాకిది యడఁప నేల
మేటి జూదరి యన వాటమా తిప్పటమై నాఁడుచుండుదు నే నహర్నిశంబు
దృష్టి వేమఱక [1]నందియు జోగరంబును దిగయును గాళి నాఁ దేటపడిన
యచ్చులలోన నే యచ్చైనఁ గైకొని మాటలాడిన యట్ల వేటుగలుగఁ
దలఁపుగతి వచ్చుఁ గోరినదాయ మనఁగ [2], శకునిజూదము వీనియచ్చోకటి యనఁగ
గెలుపునాదిగ నొడ్డుదు గెలుపనేర్చి, యెల్లపిడికిళ్ళు విడిపించి యేసకొందు.

క. ధనము గలుగఁ జూచి తమకంబు పుట్టించి, మొదల గెల్వనిచ్చి పిదప గెలిచి
వలుపు రానవంగ బలవంతు నైనను, నిలువనాఁగికొందు[3] నిమిషమునను.

క. చతురంగంబున నే నతి, చతురుఁడఁ గరితురగమంత్రిశకటభటప్ర
[4]స్థితి పరహస్తము సేయుదు, క్షితి మెచ్చఁగ రాజు బంటు చేఁ గట్టింతున్.

క. ఎక్కడఁ గోరిన దాయము, లెక్కువతక్కువలు గాక యే తేరంగా
నెక్కటి నత్తమ్మున గొ, మ్మెక్కటియును నాడ నేన యొక్కటిఁ జుమ్మా. ౯౦

క. తగులు విరి వైనఁ గడు మె, చ్చుగ నాడుదుఁ బులుల మాఁటజూదంబులలో
మిగులఁగ నేర్పరి బాగిడి, తిగుర్ల సొగటాల నే నతిప్రౌఢుండన్. ౯౧

ఉ. మేదిని నిట్లు జాణలకు మెచ్చగు నాటలు నేర్చువారికే
నాది యనంగ నొప్పుచు నహంకృతి నివ్వడు దర్పనాడి యా
జూదమునందుఁ జిక్కి విరసు ల్నను నవ్వఁగ మేనివజ్రభూ
షాదిసువస్తువు ల్గెలిచినాతని కిచ్చి వివర్ణ మొందితిన్. ౯౨

ఉ. దైవబలంబు లేమి గతి దప్పిన నర్థము గోలుపోయితి
న్నావుడు బుద్ధిగా దని మనంబున కింపు జనింపఁ జేయు ను
ర్వీవరుఁ డిట్లను న్వినుము వీఁడఁడి చేఁతలు మాను మేదినీ
దేవతల న్భజింపు సుగతిస్థితు ల్పొసఁగ నీకుఁ జేకురున్. ౯౩

క. †ధనమును సత్యము శౌచం, బును నాదిగఁ గోలుపోవు భువి దుర్వ్యసనం
బని యెన్నఁబడ్డ జూద,మ్మున బ్రుంగుడు వంగుడాటఁ బొందిది యగు నే. ౯౪

---

[2]సందియు జాగరంబును దిగయును గరయు నా—సంటయు జాగరంబును దీగయును గరము నై దింటబడిన. [2]ద యా పే. పి.— [3]నాఁచికొందు [4]స్థితి పరహస్తము— †ధనము యశమును సత్యంబును... బ్రింగుడు బ్రింగుడాట—బ్రుంగుడు వగ్గుడాట.

చ. అతనికిఁ గాంతిరేఖ యనునంగనకుం బ్రథమాంశగణ్యుఁ డౌ
సుతుఁ డుదయించి బాలుఁ డగుచు న్నయశాస్త్రము లాగమంబులుం
గృతులుఁ బఠించి యోగములకీ లోకయింత యెఱింగి సర్వస
మ్మతమగు నేర్పుకల్మి మతిమంతుఁడునాఁ బరఁగెం బురంబునన్. ౧౦౪

మ. అతికాలంబునఁ బెద్దయై నృపుఁడు పుణ్యారణ్యవాసంబు ప్ర
స్తుతమైన న్నయభూషణుం డను నమాత్యుం బిల్చి తత్సమ్మతి
న్సుతునిం బట్టము గట్టి యేగ నట నస్తోక ప్రభావాఢ్యుఁ డౌ
మతిమంతుం డిల యేలుచుండెఁ దనసామ్రాజ్యంబు పూజ్యంబుగన్. ౧౦౫

క. రత్నాకరమేఖలఁ దన, పత్నిగఁ జేపట్టి సుగుణబంధురుఁ డనఁగా
రత్నావళిలో నాయక, రత్నంబై తేజరిల్లెఁ బ్రజ రంజిల్లన్. ౧౦౬

క. రేలు నిగూఢాకృతితో, వాలు సహాయముగ లోకవార్తలుఁ గీడు
న్మేలును నరయుచుఁ దిరుగఁగ, బాలుని నొకనాఁడు మంత్రి ప్రార్థనచేసెన్.

క. మేదినిలో నీనడవడి, యాదినృపాలకులచరిత మైనది నాకుం
గాదనరా దొకగతి నిది, గాదని యెద నాత్మ నొందుగాఁ దలఁపకుమీ. ౧౦౮

గీ. నేఁడు చెప్పవలసె నృపుఁడ నీజాతక, మడుగునాఁడు బుధుల కడను వింటి
వినుము మొదలియంశమునఁ బుట్టినాఁడవు, చోరశిక్ష నిన్నుపోఁకు ననిరి. ౧౦౯

క. రజనిసమయములఁ దిరుగకు, సుజనులతోఁ బొత్తు సేయు పోషక శాంతు
న్భజియింపుము హితులను మమ్ముఁ, బ్రజలను జేపట్టుమిదియ ప్రార్థనమాకున్.

గీ. అనఘ బాలనృపతి యాఁగాకయనియొండు, బుద్ధిఁ జూచి బ్రదుకుపొందుగాదు
గామకోపలోభగర్వమత్సరమోహ, ములనె కాని *రాజ్యబలము గొనదు.

క. కామక్రోధాదులు ని,స్సీమముగా నినువకున్నఁ జేటగు నొకచో
నే మునినై యుండఁగ మఱి, నామీఁదను ఘోరదండనం జేల యగున్. ౧౧౨

మ. ఇది తప్పంజను టొప్పనంచు నడురే యేకాకియై యేగి భూ
తదయాళుం డనుమౌనిచేత శుభతత్త్వజ్ఞానుఁడై యంబికా
స్పదమధ్యంబునఁ బెక్కునాళ్లు శవనాభ్యాసంబుతో నుండె ను
న్మదసారంగకురంగసంఘపరిగణ్యంబౌ వరణ్యంబులోన్. ౧౧౩

క. ఖోఁడిమి చెడియును దనమది, వాఁడిమి చెడనీక లబ్ధవైరాగ్యుండై
వాఁడతినియమంబునఁ జను, †మాఁడేఁడుల దాఁక ధ్యానమున నుండంగన్.

---

* ములనె కాదు రాజు బలము చనము. † మూఁడేఁడులదనుక. మూఁడేండ్లందాఁక.

మ. ఒకనాఁ డేగుచుదాంగ లంతికమునం దొప్పారు మందారనా
మకమా దుర్గము లీల నేలుచు మహోక్షాపాలుఁడా జీవర
త్నకుకన్యావదనంబు కన్న మిను వాంఛన్ వచ్చి యద్దేవి క
త్యకల కం బగుభక్తిభావమున సాష్టాంగంబుగా మ్రొక్కుచున్. ౧౧౫

క. లోకేశ్వరి నీకృప నీ, క్ష్మాకాంతుని కూఁతురగు ప్రకాశినిసౌమ్యు
ల్మాకబ్బిన నాదలరెను, నాకల్పము నీకు నిచ్చి యుఁగెదను చుమీ. ౧౧౬

క. అని కానికె మైకొని చన, ఘననాథుఁడు గ్రుంకెఁ దమము దిక్కుల నిండెన్
జనులు పశులు లుకిగి రారెను, లనుపమలై తిరుగఁ జొచ్చి రానగరములోన్.

మత్తకోకిల. గాలిచీకటియు న్నొలిబూడిద గ్రద్దగోరుచు గొంకియుం
గోలయు న్వాలుగాన్పు పుర్వుల క్రోవి ముంగుల బంతియున్
మైలమంగుల కొయ్య కత్తెర మూఁకుఁ గన్నపుఁ గత్తియు
న్నీదిండులు నల్లపూఁతయు నేర్పుతోఁ దుగ మ్రుచ్చులు. ౧౧౮

క. చప్పాళ్లాలించుచుఁ దమ, చప్పుళ్లడఁచుచు జొచ్చి సందులలోనం
జొప్పెఱుఁగకుండ *నేగుచు, తెప్పలు మూకైనడాఁగు రింపు మఁబురిలోన్

గీ. ఉలుకు మ్రగ్గవంత నొకచోట మ్రొక్కుల, యుల్లు మొదలకుండి †యన్నకదుపు
కొదవియుంతనంత గొదుగుచు లోపలి, మెలఁకువ వగసి ‡కోటచులుక దాఁటి.

గీ. పాలె మున్న వారిపై న్నొలిబూడిద, మంచు చల్లి పెద్ద మగులు కొంత
కూలఁ ద్రవ్వి రాచకూఁతు రుండెడిమేడ, కత్తిరించినట్లు గంటువెట్టి. ౧౨౧

క. తోడిదోడిఁ గ్రోవులపుర్వుల, విడిచి దివియ లార్చి గంటి వెలుఁ గాలోనం
బడకుండఁ[1] జెలులు మూటఁగ, నొడయని క్రియ నులుకు లేక యొకరుఁడు సొచ్చెన్.

గీ. అచట నూర్పులరసి యాబాల నిద్రించు, టెఱిఁగి రొమ్ము డాయ నేగి వాఁగు
బిగాలఁ బుడికిపట్టు జాలరికైవడిఁ, బుడికి పుచ్చుకొని యొఁ దొడవు లెల్ల. ౧౨౩

సీ. అన్నియు నొలకు నందిచ్చునప్పుడు ముదు స్వయంవరమున కనుచు డాఁచి
దండియుపై నిడ్డ తపనీయమాలిక భుజము సోఁకిన దానిఁ బుచ్చుకొనుచుఁ
గన్నంబు వెడలి సంగడికాండ్రఁ గూడిన నందఱు నల్లాన మతిశయిల్ల
దుర్గంబు వెలువడి దూరస్థలంబున సొమ్ముల తరబడి చూచునపుడు
వెనుకఁ బురములో నఘనముగా నంత మ్యో, నారెకులు నుదిబియు లందికొనుచుఁ
గల్లపుట్టె ననుచు నెల్లదిక్కుల జాడ, లరయఁ జొచ్చి ¶రతివిహస్తులగుచు.

---

* నీగుచు † యన్నకరవుఁగదిలి- యంకలేవి- ‡ కోటమలు దాటి- [1] కాలమూటగ- చెయ్యి మాటిడి ¶ రతిభయార్తులగుచు.

పరభయనిద్రాభుక్తి, స్మరమోహక్రియల విగతసంజ్ఞానముచే
నరపసు వనఁ బరఁగితినో, తిరుమల- ౨౯

శరణనఁగ నావిభీషణుఁ, గరుణను ద్రౌపదిని హరినిఁ గాచితి వది నీ
బిరుదైనను ననుఁ బ్రోవుము, తిరుమల శ్రీ వేంకటేశ త్రిదశాధీశా! ౩౦

నరహరి! గోవింద! హరీ! పురుషోత్తమ! విబుధమిత్ర! పుణ్యచరిత్రా!
మురహర! వామన! మాధవ! తిరుమల- ౩౧

పరమేశ్వర! కేశవ! శ్రీధర! మధుసూదన! ముకుంద! దానవవైరీ!
ధరణీధరనుత! శౌరీ! తిరుమల- ౩౨

సురుచిర వాక్ప్రౌఢిని నే, మఱి నినుఁ బ్రార్థింపలేని మతిహీనుఁడ నన్
గరుణను రక్షింపఁదగుం, దిరుమల- ౩౩

పరమానందాత్మక! శ్రీహరి! నీమాహాత్మ్య మజభవాదులకైనం
దరమా నె యభినుతింపఁగఁ, దిరుమల- ౩౪

వరభక్తియుక్తనిష్ఠా,పరులను బ్రోచుటయు నెంతప్రాభవ మజ్ఞున్
దరిఁజేర్చినఁగా యశమగుఁ, దిరుమల- ౩౫

దురితాత్ముఁడ దాంభికుఁడన్, దురహంకారాభిమానదూష్యహృదయుఁడన్
శరణాగతుఁడను బ్రోవుము, తిరుమల- ౩౬

నిరతాపరాధి నైనను, శరణొందిన నభయ మిత్తు సత్వర మది నా
పరమవ్రత మని పల్కవె, తిరుమల- ౩౭

కరుణాపయోధి! నీకిం,కరుఁడను శరణంటిఁ బ్రోవఁగాఁ దగుఁజుమ్మీ
మఱవకుము నీదెభారము, తిరుమల- ౩౮

శరణంటి నీపదాబ్జము, శరణంటిని బరులవేఁడఁజాలను నీవే.
దొరవంటి నెటులు చేసినఁ, దిరుమల- ౩౯

నిరతము నీపదభక్తియు, విరతియు దుష్కామహేతు విషయంబులపై
మఱవమి నిను దయసేయుము, తిరుమల- ౪౦

నరు లెంతవార లెన్నఁగ, సుర లైనను నీదుమహిమ జూడఁగ వినఁగా
వెలిగొందుదు రవిషయతం, దిరుమల- ౪౧

అఱనిముసములోన జగ,త్పరికల్పనరక్షణప్రభంగంబుల న
చ్ఛెరువుగ నొనరించెదవౌ, తిరుమల- ౪౨

పరుఁడవగు నీవు జీవే,శ్వరజగదాకృతులఁ దోఁచి స్వప్రభచేఁ ద
త్పరవికృతులొంద వెన్నఁడుఁ, దిరుమల- ౪౩

సురవందితమృదుపాదా, పరిహృతపరజీవభేద! పరమోదారా!
పరకల్పితగుణభేదా, తిరుమల- ౫౯
శరచరకచ్ఛపకిరినర,హరి వయి భృగురామరామహరిబుద్ధతను
స్ఫురణలఁ బ్రభవించితివో, తిరుమల- ౬౦
వరమత్స్యాకృతిసోమకుఁ, బొరిగొని తదపహృతనిగమపుంజముఁ గృపచేఁ
బరమేష్ఠి కొసఁగితివి మును, తిరుమల- ౬౧
సుర లసుర లమృతమునకై, గిరిచే నంబుధి మథింపఁ గ్రిందఁ బడఁగ న
గ్గిరిఁ గూర్మతచే నెత్తవె, తిరుమల- ౬౨
ధర నబ్ధిముంప దితిసుతుఁ, గిరిరూపము నొంది వేగఁ గీటడఁచి వసుం
ధరఁ గోఱను నిల్పితివో, తిరుమల- ౬౩
సురసుతుల నొంచుదైత్యుని, నరహరివై యురముఁ జించి నఖముఖములఁ జె
చ్చెర బాలు నేలితివిగా, తిరుమల- ౬౪
ధర బలి నడిగి వటుత్వము, మెఱయఁ బదద్వయిత నాక్రమించి జగముఁ ద
చ్చిరమున నడుగిడి యడఁపవె, తిరుమల- ౬౫
మెఱయుచు భార్గవుఁడన నృప,వరులనుముయ్యేడుమాఱు వధియించి వసుం
ధరఁ గశ్యపున కొసంగితి, తిరుమల- ౬౬
వరదశరథాత్మజుఁడవై, శరనిధి బంధించి యాదశగ్రీవు వనిం
బొరిగొని ధరణిజ నేలవె, తిరుమల- ౬౭
తఱిమి ప్రలంబాద్యసురులఁ, బరిమార్చి బలంబు మెఱయ బలరాముఁడవం
గరిపురిఁ బెకలించితివో, తిరుమల- ౬౮
పురదనుజసతులసద్వ్రత, సరణిని బుద్ధతను జెఱచి చని తత్పతులన్
హరుచేఁ బొలియఁగఁ జేయవె, తిరుమల- ౬౯
దొరకొని కలికలుషము దు,ర్భరమై భువిఁ జెలుప దాని భంజింపఁగ సుం
దరకల్కివిగా నుందువు, తిరుమల- ౭౦
తరణము గౌతమతరుణికిఁ, దరణము భవమునకు మోక్షదంబగు యుష్మ
చ్చరణము నెఱనమ్మితినేఁ, దిరుమల- ౭౧
కర మొప్పు చతుర్భుజముల, మెఱయు కిరీటాయుధముల మించినసిరిచే
గరుడరథమునఁ జరింతువు, తిరుమల- ౭౨
శిరమున రత్నకిరీటం, బురమునఁ గౌస్తుభము వెలయ నురుకుండలస
త్కరకంకణములఁ జెలఁగెదు, తిరుమల- ౭౩

నిరుపమఘనదేహరుచుల్, కరమొప్పు విశాలహృదయకంజాక్షములన్
మెఱయు నిను భక్తిఁ గొలిచెదఁ, దిరుమల- ౭౪

కరివరద ! రమాలోలా, కరుణాకర ! భక్తపాల ! కాంచనచేలా !
శరణాగతభరణవ్రత, తిరుమల- ౭౫

తరణిసహస్రప్రభలను, మెఱయు భవద్దివ్యదేహమ్మును వైభవమున్
గరుణం గనఁజేయఁ గదే ! తిరుమల- ౭౬

హరి ! పరమపురుష ! నీమ్మృదు,చరణంబులు భక్తమానసస్ఫురణంబుల్
తరణంబులు భవజలధికిఁ, దిరుమల- ౭౭

నిరుపమసంసారాంబుధి, దరిఁ జేర్పఁగ నేల యింక దయరాదమొకో?
కరుణారాశివిగావా ? తిరుమల- ౭౮

నిరవధిమోహాంబుధి సం,తరణం బొనరింపుమయ్య ! దవశిఖిసమ సం
సరణము దుర్భరమయ్యా ! తిరుమల- ౭౯

కరి మకరిచేత వడి సెడి, మఱిమఱి నిను వేఁడ మొఱను మఱవక విని స
త్వరఁ జని ప్రోచితివికదా, తిరుమల- ౮౦

నెఱిబాల్యత గురుని యనా,దరమున నినుఁ జేరికొల్వ దయ ధ్రువునకు స
త్పరమాధికత్యమొసఁగవె, తిరుమల- ౮౧

ఉరుసోదరపరిభవమున, శరణొందు విభీషణున కసంశయముగ స
త్వర నభయమిచ్చితివిగా, తిరుమల- ౮౨

హరివరునకు నెచ్చెలివై, వెఱవకు మని యభయమొసఁగి వేగమ వాలిం
బరిమార్చి రాజ్యమిడితివి, తిరుమల- ౮౩

హరి నిందుఁ జూపు మన నర,హరివై స్తంభమున వెడలి యడఁచి దితిజు స
త్తరిఁ బ్రహ్లాదునిగావవె, తిరుమల- ౮౪

కురుపతిసభ నొందుమహా,పరిభవమున వేఁడ మానభంగ మడఁచి త
త్పరతన్ ద్రౌపదిఁ గాచితి, తిరుమల- ౮౫

నరసారథివై కరుణన్, గురుపతిసుతవైభవంబుఁ గొల్పఱిచి వసుం
ధరఁ గౌంతేయుల కొసఁగవె, తిరుమల- ౮౬

ధరదాసీసుతుఁడైనను, నిరతము భవదీయభక్తినిష్ఠనొసఁగి తా
సురపూజ్యత నారదునకుఁ, దిరుమల- ౮౭

కిఱుపేద సఖుఁడు భక్తిం, దరుదెంచిన నెఱిఁగి ప్రీతి నడుకులు గొని స
త్వరమున సంపదలిడితో, తిరుమల- ౮౮

దురితాత్ముఁ డజామిళుఁడు, మరణార్తిని నీదుపేర మనుపుతుఁ బిలువం
బరమొసఁగితి కడుఁ బ్రేముడిఁ, దిరుమల- ౮౯

గురులుబ్ధవృత్తి నడచిని, దిరుగుచు భవదీయనామదివ్యమహిమచే
ధరవాల్మీకి యశముఁ గొనెఁ, దిరుమల- ౯౦

త్వర నంబరీషుపై ముని, వరుఁ డదయక కృత్తినేయ వాత్సల్యత న
త్తఱిఁ జక్రమనిచి ప్రోచితి, తిరుమల- ౯౧

గురుసుతు శరబాధల ను, త్తరగర్భస్థు నొగిఁ బ్రోవ దయ నుదరము వేఁ
జొరి పరితాపముఁ దీర్పవె, తిరుమల- ౯౨

హరి! నీదీనదయాళుత, పరభక్తాధీనతయును వర్ణింపఁగ నా
తరమె? మహాత్మగుణాబ్ధి, తిరుమల- ౯౩

నెఱి స్వప్రతిజ్ఞఁ దలఁపక, పరమహితుండనుచు భీష్మప్రతిన నిలిపి తొ
దురమునఁ జక్రముఁ జేకొని, తిరుమల- ౯౪

శరతల్పగు గాంగేయుని, బరమధ్యానప్రవిష్టభావుఁడ వగుచున్
శరబాధలణంగింపవె, తిరుమల- ౯౫

గురుఁడవు దైవము సఖుఁడవు, మఱిమట్టమనంచు నమ్మినను పాండవులం
గరుణించితి వేవిధములఁ, దిరుమల- ౯౬

పరదైవత మీవని మది, నెఱనమ్మితి నన్నుఁ బ్రోవ నీకు భరంబే?
దురితములెన్నక యేలుము, తిరుమల- ౯౭

ఉరుదుష్టతనయుఁ డైనను, బరమకృపామతిని దండ్రి పాలింపఁడె? మ
త్పరజనకుఁడ వీవ సుమీ, తిరుమల- ౯౮

హరి! నారాయణ! మాధవ! నరహరి! శ్రీవాసుదేవ! నలినాక్ష! రమా
వర! వైకుంఠ! జనార్దన, తిరుమల- ౯౯

ఉరగాధిపగిరివాసా! పరమమహోల్లాస! నిత్యభాసురహాసా!
నిరతిశయసుఖవిలాసా! తిరుమల- ౧౦౦

సురవినుత! భోగిశయనా, సరసీరుహపత్రనయన! జననవిహీనా!
దురితాటవీహుతాశన, తిరుమల- ౧౦౧

స్మరశతసమప్రకాశా! గిరిజామానసనివేశ! కృతిపమహేశా!
పరిహృతసర్వపలాశా, తిరుమల- ౧౦౨

నెఱనమ్మితి మనమున నీ, చరణములే గతియటంచు సదయుఁడవై చె
చ్చెరఁ బరమగతి నొసంగుము, తిరుమల- ౧౦౩

౭. మనోహరశతకము.

—: లకారప్రాసయుతోత్పలమాలావృత్తములు. :—

పరశురామపంతుల రామమూర్తికవి.

శ్రీలలనేశరుద్రసరసీరుహగర్భ గణాధిపాంఘ్రులన్
ఫాలము సోఁక మ్రొక్కి యొకపద్యశతంబు రచించి మల్లికా
మాలికగాను మీకును సమర్పణ చేసి తరింపఁగంటి నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౧

బాలిశుఁ డంచు నన్గని శుభస్థితి కేఁగురుమూర్తి సీరహా
స్యాలయమంత్రమంత్రకలితార్థములం గృపచేసె నట్టినా
పాలిటి లింగమూర్తి పదపద్మనుతుల్గొని నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౨

శ్రీలలితం బనామయము చిన్మయ మాద్య మనిష్క్రియంబు ని
ర్మాల మఖండ మద్వయ మమూర్త మజం బగు బ్రహ్మ మైన నీ
వాలయసిద్ధి కంత ముదయస్థితి కాది వెలుంగుచుండు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౩

ఆలయసంభవస్థితులనందని తొల్లిటి నీదుమూర్తియం
దాలయసంభవస్థితుల కాశ్రయ మై యొకశక్తి తోఁచి ని
న్నాలయసంభవస్థితుల నందెడివానిగ నావరించె నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౪

ఆలలితాత్మశక్తి విమలాత్మిక మై యొకమాయ యయ్యె న
త్తాలిమి నీశ్వరుండ వయి తద్గుణసంగతి నెంచి చక్రివిన్
శూలివి తమ్మిచూలివగుచున్ స్థితినాశభవార్థివైతి వం,బాలపురీశ- ౫

ఏలిక మాయతో నెనసి యీశుఁడవై కనుఁగొన్నమాయ నీ
నేల జలాగ్నివాయువులు నింగియుఁ దద్గుణభాగసంగతిన్
స్థూలము సూక్ష్మ మర్థవితతు ల్జగము ల్సకలంబుఁ బుట్టెనం,బాలపురీశ- ౬

పోలిక కాత్మకల్పితవపుత్రయమున్ జడ మాట దానిలో
నేలలితాంశముం బ్రతిజనింపఁగఁ జేసి నజీవుఁ డయ్యె నా
లీల ననేకజీవులు గలింగి జగంబులు నిండియుండి రం,బాలపురీశ- ౭

నీలనదంశఁ బుట్టి భువి నిండిన జీవులలో నొకండ నీ
పాలనె పుట్టినాఁడ నినుఁ బ్రాపుగఁ గైకొని యున్నవాఁడ ని
న్నోలినవాఁడ వేఱుపడిపోయెడివాఁడను గాను గావు మం,బాలపురీశ- ౮

నీలలితాంశ మైన నను నీసముఖమ్మున నుండనీక నేఁ
డీలలనాసుతార్థవిషయేషణము ల్వొడసూపి తోడనే
మేలును గీడులం దనుగమింపఁగఁ జేసితి వేమనందు నం,బాల- ౯

మేలిడు సత్కృతంబు బలిమిం దురితం బిడుఁ గీడు తత్క్రియా
మూలము దేహ మట్టి తనుమోహముసం జరియించు జీవుఁ డే
కాలము నేను దత్సముఁడఁ గావున నిన్భజియింతుఁ బ్రోవు మం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౧౦

కాలముఁ గర్మముం గలసి కామములుం బొడసూపి మోదఖే
దాలయమైన దుస్తరభవాబ్ధిని ద్రొబ్బెనుగాన నన్నుఁ ద
త్కాలుని కొప్పగింపకను గావుము నిన్మదిలో భజింతు నం,బాల- ౧౧

కాలము వ్యర్థమాయె భవకర్మము లన్ని సమర్థమాయె ని
ల్లాలు సుతు ల్ధనంబు మొదలైనవి స్వార్థము లాయెఁ గాని నీ
లీల లొకించుకైన వినలేదిఁక నేలెద వెట్లు నన్ను నం,బాలపు- ౧౨

కాలములోనఁ గొంత గతకాలము బాల్యము చెల్లె నీవయః
కాలము దారపుత్రకనకభ్రమలం గత మయ్యె నాజరా
కాలము దుర్బలంబు నినుఁ గాంచి భజింపఁగఁ జాలఁ బ్రోవుమం,బాల- ౧౩

కాలమొకించుకైన వృథగాఁ జననీదగ దందు నాయువుం
గాలము కొంచెమేని జనఁగాఁ జను రాత్రికగళ్ల వెంబడిం
గాలుఁడు నిర్దయుండు నటుగావున నిన్ను భజింపఁజేయు మం,బాల- ౧౪

మేలు సతంబు నాఁగ నది మించులఁ బోలు సతంబు మేననం
బోలదు నీరుబుగ్గ యది ప్రోల వసించును మిత్తియంచు నేఁ
జాల విచారమంది నిను సారెకుఁ దల్చుచు నుంటిఁ బ్రోవుమం, బాల- ౧౫

మేలచరంబులం జరము మేలు చరంబుల మర్త్యుఁ డందులో
మేలు ద్విజేంద్రుఁ డందులకు మేలు భవత్పదభక్తుఁ డాతనిం
బోలఁగఁ జేసి నన్ను దయఁ బ్రోవక యుండుట మేలు గాద యం,బాల- ౧౬

ఆలయు మాలు బిడ్డలని యాడబముం దలపెట్టి వానిలో
సోలుచుఁ జొక్కుచుండు మని చూచితి వింతియకాని నన్ను నీ
పాల వసింపఁ జేయ విది పాడియె యేమన వచ్చు నిన్ను నం,బాల- ౧౭

ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజా వారు. పరిషద్వ్యవస్థాపకాధ్యక్షులు.
కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.
రాణీ వత్సవాయ వేంకట సుభద్రియ్యమ్మజగపతిబహద్దరుగారు-తుని రాణీగారు.
కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.
వింజమూరి వెంకన్నపంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు.
పెద్దాడ రామస్వామిగారు, ఎం ఏ.,
(కోశాధ్యక్షులు.)
త్రిపురాన వేంకటసూర్యప్రసాదరావు దొరగారు.
కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.
శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామి గారు, ఎం. ఏ., యల్. టి.
దర్భా వేంకటశివరామరాజుగారు, బి. ఏ., బి. ఎల్.
అలక్కి వేంకట్రామయ్యగారు.
కేశవరపు కామరాజుగారు.
కోకా వేంకటసుబ్బారావు నాయుడుగారు.
ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.
పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.
పిళ్ళారిసెట్టి రంగబ్రహ్మారావునాయుడుగారు.

PYDA VENKATACHELAPATI TELUGU MANUSCRIPT
PRINT FUND SERIES No. 1.

సాంబోపాఖ్యానము.

శ్రీకృష్ణదేవరాయల యల్లుఁడగు
అళియరామరాజునకుఁ బెద్దతండ్రి మనుమఁడగు

రంగప్పరాజకవి రచించినది.

వసుచరిత్ర కళాపూర్ణోదయములకంటెఁ బూర్వప్రబంధము.
చిత్రశ్లేషలకు నిలయము. అత్యద్భుతవర్ణనలగని. స్వభావోక్తులకు నిధి.
నిర్దుష్టమైనది.

కథ- శ్రీకృష్ణజాంబవతుల తనయుఁడగు సాంబునకును
దుర్యోధనునిపుత్రియగు లక్షణకును వివాహము.

రాజకవిత్వము, ప్రబంధరాజము

భాషాభిమానులెల్లరుఁ జదువఁదగినది.
రాయల్ 186 పుటలు- అయిదాశ్వాసములు.
పోస్టువ్యయము గాక- వెల రు 1—0—0 మాత్రమే.

దొరకుచోటు
ఆంధ్రసాహిత్యపరిషత్తు- కాకినాడ

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocanada